www.truepointnews.com
ESTD 2024
PointNewsDaily
pointnewsdaily
ARN No: T/TG/2024/1040
Vol.I ISSUE 273
*Air Surcharge Extra Applicable

# పాయింట్

**Published From :** Vijaywada - Hyderabad - Delhi - Bengaluru
మంగళవారం 24, జూన్, 2025 | పేజీలు :12



# జగన్‌కు పవన్ స్ట్రాంగ్ వార్నింగ్!



## సుపరిపాలనలో తొలి అడుగు సమావేశం

## వైసీపీ నేతలపై పవన్ ఆగ్రహం

### ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని వార్నింగ్

### రౌడీయిజం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం

**టీపీఎన్, అమరావతి :**

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వైసీపీ నేతలకు కఠిన హెచ్చరికలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైసీపీ నేతలు అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలను ఇప్పుడూ కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీకి చింత చచ్చినా.. పులుపు చావ లేదని చురకలు అంటించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎలాంటి అరాచకం సృష్టించారో చూశామని.. ఇప్పుడు కూడా అప్పటిలానే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తామంటే చూస్తూ ఊరుకునే ప్రభుత్వం తమది కాదని వార్నింగ్ ఇచ్చారు.

"గొంతులు కోస్తామని బెదిరింపులు, తాటాకు చప్పుళ్లు మా విషయంలో పనిచేయవు. అవన్నీ సినిమాల్లోనే బాగుంటాయి. శాంతిభద్రతల విషయంలో ఏమాత్రం రాజీపడం. మేం చట్టబద్ధంగా వ్యవహరిస్తున్నాం కాబట్టే సంయమనం పాటిస్తున్నాం. ఎన్నో దెబ్బలు తిని ఈ స్థాయికి వచ్చాం. పిచ్చి వేషాలు వేస్తే తొక్కిపట్టి నారతీస్తాం. ప్రజల్లో భయాందోళన కలిగించే ప్రయత్నం చేస్తే సహించేది లేదు" అని పవన్ కల్యాణ్ హెచ్చరించారు.

వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇచ్చేందుకు తగిన సంఖ్యాబలం కూడా లేదని, అయినా దాని కోసం గగ్గోలు పెడుతున్నారని పవన్ మండిపడ్డారు. ప్రతిపక్ష హోదా లభించలేదనే కారణంతో రోజురోజుకూ దిగజారి వ్యవహరిస్తున్నారని సీరియస్‌గా వ్యాఖ్యానించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును స్వీకరించి తదనుగుణంగా ప్రవర్తించాలని హితవు పలికారు. అంతేగానీ.. ప్రతిపక్ష హోదా కోసం రాద్ధాంతం చేయడం మానుకోవాలని సూచించారు.

ప్రజలకు సుపరిపాలన అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం నిశ్శబ్దంగా అభివృద్ధి పనులు చేస్తూ ముందుకు సాగుతోందని పవన్ తెలిపారు. "మా మౌనాన్ని చేతగాని తనంగా భావించొద్దు. శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలు మరోసారి చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం" అని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో ఏ ఒక్కరిని కూడా ఊపేక్షించే ప్రసక్తే లేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు ఎంతో ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నారని.. వాళ్ల ప్రశాంతతను పోగొట్టే పనులు వైసీపీ మానుకోవాలని హితవు పలికారు. అలాకాకుండా అరాచకాలు సృష్టిస్తామంటే.. ఇది మంచి ప్రభుత్వమే కానీ.. మెత్తని ప్రభుత్వం మాత్రం కానేకాదని గుర్తుచేశారు. రౌడీయిజం చేస్తామంటే చూస్తూ ఊరుకోమని.. ఎలాంటివారిపైనైనా కేసులు పెడతామని హెచ్చరించారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు బుద్ధిగా ఉంటే వారికే మంచిదని.. గీత దాటితే మాత్రం కఠిన చర్యలు తప్పవన్నారు.



## చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి నోటీసులు!

ఆంధ్రప్రదేశ్‌లోని లిక్కర్‌స్కామ్‌లో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి కుటుంబం తీవ్ర ఆరోపణలను ఎదుర్కొంటోంది. ఈ కేసులో చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఇప్పటికే అరెస్టయ్యారు. తాజాగా, ఆయన కుమారుడు, చంద్రగిరి వైసీపీ ఇన్చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి విచారణకు హాజరుకావాలంటూ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నోటీసులు జారీ చేసింది.

...2వ పేజీలో



## ఏరో స్పేస్, డిఫెన్స్ రంగంలో ఏపీ రూ.22 వేల కోట్ల పెట్టుబడి!

రక్షణ, అంతరిక్ష రంగంలో రాష్ట్రం భారీగా పెట్టుబడులు ఆకట్టుకునేలా ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సోమవారం వెలగపూడి సచివాలయంలో ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ 4.0 పై సీఎం సమీక్షించారు. ఈసమావేశంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, టీజీ భరత్, వాణిజ్యపరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ పాల్గొన్నారు.

...2వ పేజీలో



## అమరావతిలో మరో 10 సంస్థలకు భూముల కేటాయింపు!

ప్రపంచ స్థాయిలో రాజధాని అమరావతిని తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రాజధానిలో పెట్టుబడిదారులను ఆకర్షించాలనే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే తాజాగా మరో 10 సంస్థలకు అమరావతిలో భూములు కేటాయించింది ప్రభుత్వం.

...2వ పేజీలో

# నేను ఎప్పుడైనా మిమ్మల్ని ఆపానా?



### జగన్ కారు కింద పడి సింగయ్య అనే వ్యక్తి మృతి

### కారు కింద పడిన వీడియోలు రిలీజ్

### జగన్‌తోపాటు పలువురిపై కేసులు నమోదు

### తనపై కేసు నమోదు కావడంపై జగన్ ఆక్షేపణ

**టీపీఎన్, అమరావతి :**

గుంటూరు జిల్లా ఏటుకూరులో ఈ నెల 18న వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో సీహెచ్ సింగయ్య అనే వ్యక్తి మరణించిన విషయం తెలిసిందే. జగన్‌పై కేసు కూడా నమోదైంది. జగన్ ప్రయాణిస్తున్న కారు కింద సింగయ్య పడినట్టు వీడియోల్లో నిర్ధారణ అయిందని పోలీసులు చెబుతున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలను కూడా మీడియాకు విడుదల చేశారు. వాహనంలో ఉన్న జగన్‌తోపాటు రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి, మాజీ మంత్రులు పేర్నినాని, విడదల రజని, జగన్ పీఏ నాగేశ్వరరెడ్డి, కారు డ్రైవర్ రమణారెడ్డితో పాటు పలువురిపై కేసు నమోదైంది. డ్రైవర్ రమణారెడ్డి ఏఆర్ కానిస్టేబుల్. ఆయన్ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

ఇకపోతే.. ఈ సంఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్‌మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. పర్యటనలో భాగంగా జగన్ అనేక చోట్ల ఆగుతూ ప్రజలకు అభివాదం చేస్తూ వెళ్తున్న సమయంలో సెక్యూరిటీ పరంగా ఎలాంటి చర్యలు తీసుకున్నారు..? జగన్ కారు కింద పడిన సింగయ్యను ఎవరు బయటకు తీశారు..? ఆయనను ఎందుకు ఆస్పత్రికి తరలించలేదు..? అనే దానిపై పోలీసులు లోతుగా విచారిస్తున్నారు. అందులో భాగంగానే జగన్ భద్రతా సిబ్బందిని కూడా పోలీసులు పిలిపించి విచారిస్తున్నారు. సంఘటన జరిగిన సమయంలో డ్యూటీలో ఎవరు ఉన్నారంటూ ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రమాదం గురించి ఉన్నతాధికారులకు ఎందుకు చెప్పలేదని అధికారులు నిలదీశారు. ఈ క్రమంలో ముగ్గురు సెక్యూరిటీ అధికారులను కూడా ఉన్నతాధికారులు ప్రశ్నించారు. అయితే తాము కారుకు ఎడమవైపు అంటే జగన్ అభివాదం చేసే వైపు ఉన్నామని భద్రతా సిబ్బంది చెప్పారు. జగన్ వాహనానికి క్లోజ్ సర్క్యూట్‌లో ఉన్న సిబ్బంది మొత్తాన్ని కూడా అధికారులు పిలిపించి విచారిస్తున్నారు.

**ఇంత దిగజారుడు రాజకీయాలా..?**

మరోవైపు సీఎం చంద్రబాబునాయుడు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని జగన్ విమర్శించారు. తాను అడుగుతున్న ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పగలరా..? అంటూ నిలదీశారు." చంద్రబాబుగారూ.. అసలు నా పర్యటనకు మీరు ఆంక్షలు పెట్టి, ఎవరూ రాకూడదని ఎందుకు కట్టడి చేశారు..?. గతంలో మీరుకాని, మీ పవన్‌కళ్యాణ్ కాని తిరుగుతున్నప్పుడు మేం ఇలాంటి ఆంక్షలు ఎప్పుడైనా పెట్టామా..?. ప్రతిపక్ష నాయకుడిగా నేను మా కార్యకర్తల ఇంటికి వెళ్లడం తప్పా..? ప్రతిపక్ష నాయకుడిగా రైతుల తరఫున, ప్రజల తరఫున వారికి సంఘీభావం తెలియజేయడానికి వెళ్లడం తప్పా..?. ఒక మాజీ ముఖ్యమంత్రిగా, జడ్ ప్లస్ సెక్యూరిటీ భద్రత అన్నది నాకు అయినా, మీకు గతంలో అయినా, భవిష్యత్తులో అయినా, ఆటోమేటిక్ హక్కు కాదా..?. మీకు బుద్ధిపుట్టినప్పుడు భద్రత ఇస్తాం, లేదంటే, మూడ్ రానప్పుడు మేం మీకు జడ్‌ప్లస్ కేటగిరీ సెక్యూరిటీని విత్ డ్రా చేసుకుంటామనే అధికారం ఏ ప్రభుత్వానికైనా ఉంటుందా..? మాజీ సీఎంకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని కూడా గవర్నమెంటే ఇవ్వాలి, గవర్నమెంట్ డ్రైవరే ఆ వాహనాన్ని డ్రైవ్ చేయాలి. ఇది ప్రొటోకాల్. మంచి బుల్లెట్ ప్రూఫ్ వెహికల్ మీరు ప్రొవైడ్ చెయ్యకపోతే, గవర్నమెంటు అనుమతితో నేనే నా సొంత డబ్బుతో వాహనాన్ని కొనిపెట్టా. డ్రైవర్‌ను మీరు ప్రొటోకాల్ ప్రకారం ఇచ్చారు. మరి మీ గవర్నమెంటు డ్రైవర్ తోలుతున్న ఈ వెహికల్, మీరు ఇచ్చిన పైలట్ వెహికల్స్, మీ రోప్ పార్టీల ఆధ్వర్యంలో ప్రయాణం జరుగుతున్నప్పుడు, మాజీ ముఖ్యమంత్రి ప్రయాణిస్తున్న తన వాహనం సెక్యూరిటీ బాధ్యత మీది కాదా..? మరి ఎందుకు ఈ టాపిక్ డైవర్షన్ రాజకీయాలు..? అయినా మా మీద విషప్రచారాలు చేస్తున్నారు. మానవత్వం గురించి, నైతికత గురించి మీరు పాఠాలు చెప్పడమే ఆశ్చర్యం..?. అయినా నేను చంద్రబాబుగారిని ప్రశ్నిస్తున్నా.. మీ పర్యటనల సమయంలో, మీ మీటింగుల్లో చనిపోయిన వారి విషయంలో మీరు ఏం చేశారు..? ఎంత చేశారు..? ఎంత మేర చేశారు..? మీరా మానవత్వం గురించి, నైతికత గురించి మాట్లాడేది..? ఇప్పటికైనా మారండి..!" అని ఎక్స్ ఖాతాలో వైఎస్ జగన్ పోస్ట్ చేశారు.

### అది ఫేక్ వీడియో : రోజా

జగన్ కారు కింద పడడం వల్లే సింగయ్య మృతి చెందాడనే వీడియో ఆధారంగానే జగన్‌పై కేసు నమోదైంది. తాజాగా ఈ వీడియోపై వైసీపీ నేత రోజా స్పందించారు. అది ఫేక్ వీడియో అని.. కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే జగన్‌పై కేసు పెట్టారని మండిపడ్డారు. జగన్ కు వస్తున్న జనాదరణ చూసి తట్టుకోలేక అక్రమ కేసులు పెడుతున్నారని, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ డైవెర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. 18వ తేదీన ఘటనలో సింగయ్య మృతి ప్రమాదం జగన్ కారు వల్ల కాదని ముందు ఎస్పీనే అన్నారని.. కానీ 22న ఎస్పీ ఓ ఫేక్ వీడియో బయటకు తెచ్చి జగన్ కారు గుద్దిందంటూ ఒక కట్టు కథ అల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరి ఈ ఘటనపై నాలుగు రోజులు పాటు ఇంటెలిజెన్స్ ఏం చేస్తుంది..? నిద్ర పోతుందా..? అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. పోలీసులు దగ్గర లేని వీడియో బయటకు ఎలా వచ్చిందని ఆమె ప్రశ్నించారు. ఆ వీడియో వెనుక చంద్రబాబు, లోకేష్, పవన్ ఉన్నారని, అధికారంలో ఉన్నారు కాబట్టి భయపెట్టి కేసులు పెడుతున్నారని ఫైర్ అయ్యారు. ఒక వ్యక్తి పడిపోతే



తొక్కించుకు వెళ్లేంత మూర్ఖుడు, గుండెలేని వ్యక్తి జగన్ కాదన్నారు.

## సుపరిపాలనే కూటమి లక్ష్యం : చంద్రబాబు

- **ఊహించినదానికంటే ఎక్కువ సంక్షేమ పథకాలు అమలు**
- **డబుల్ ఇంజిన సర్కార్ అంటే ఏంటో చూపించాం..**
- **స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యంగా ప్రణాళికలు**
- **సుపరిపాలనకు తొలి అడుగు సమావేశంలో చంద్రబాబు కామెంట్స్**

**టీపీఎన్, అమరావతి :**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ ప్రభుత్వం ఊహించిన దాని కంటే ఎక్కువ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందని ప్రకటించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసిన సందర్భంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు.

**వైసీపీ పాలనపై విమర్శలు**

వైఎస్ జగన్ నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా నాశనం చేసిందని, మూడు ముక్కలాటతో ఏపీకి రాజధాని లేకుండా చేసిందని చంద్రబాబు ఆరోపించారు. వైసీపీ విధానాల వల్ల పెట్టుబడిదారుల్లో నమ్మకం సన్నగిల్లిందని, నిధుల దుర్వినియోగం జరిగిందని విమర్శించారు.

**స్వర్ణాంధ్ర విజన్-2047**

కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్2047ను లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని చంద్రబాబు తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి ఎలా ఉంటుందో చూపించామని, మూడు పార్టీలు కలిసి అధికారంలో ఉన్నప్పటికీ ఎలాంటి సమస్యలు రాలేదని పేర్కొన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా చెప్పిన మాట నిలబెట్టుకుంటామని హామీ ఇచ్చారు.

**సుపర్ సిక్స్ హామీల అమలు**

తమ ప్రభుత్వం 'సుపర్ సిక్స్' హామీలను వేగంగా అమలు చేస్తోందని, పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యమని చంద్రబాబు వివరించారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా 67 లక్షల మంది తల్లులకు ఒక్కో బిడ్డకు సంవత్సరానికి రూ.13,000, విద్యా సంస్థల అభివృద్ధికి రూ.2,000 అందజేస్తున్నామని తెలిపారు.

**ఆర్థిక పరిస్థితి సరిదిద్దడం**

వైసీపీ ప్రభుత్వం వదిలిపెట్టిన రూ.24,000 కోట్ల బకాయిలను తమ ప్రభుత్వం క్లియర్ చేసిందని, రూ.3 లక్షల కోట్ల బడ్జెట్‌తో పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఒక సంవత్సరంలో రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని, 8.5 లక్షల ఉద్యోగాల సృష్టి లక్ష్యమని వెల్లడించారు.

**మహిళల భద్రత, సంక్షేమ పథకాలు**

మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని, చట్టం ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభమవుతుందని, 'దీపం2' పథకం ద్వారా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామని తెలిపారు.

**జనాభా సమస్యలపై ఆందోళన**

రాష్ట్రంలో ఫెర్టిలిటీ రేట్ (TFR) 1.5కి పడిపోయిందని, జనాభా స్థిరీకరణకు 2.1 TFR అవసరమని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. జపాన్ వంటి దేశాల్లో జనాభా క్షీణత వల్ల సమస్యలు ఎదురవుతున్నాయని, బీహార్, యూపీల్లో జనాభా వేగంగా పెరుగుతుండగా ఏపీలో అలా జరగడం లేదని అన్నారు.

**కీలక ప్రాజెక్టులు**

పోలవరం ప్రాజెక్ట్ పూర్తయితే రాష్ట్రానికి నీటి సమస్య తీరుతుందని, దీనికి కేంద్రం రూ.12,500 కోట్లు కేటాయించిందని చంద్రబాబు వెల్లడించారు. అమరావతిని మళ్లీ పట్టాలెక్కించి పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. విశాఖ రైల్వే జోన్ పనులు వేగంగా జరుగుతున్నాయని, విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.11,400కోట్ల సాయం చేశామని గుర్తు చేశారు.

**ఇతర సంక్షేమ కార్యక్రమాలు**

213 అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం అందిస్తున్నామని, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేశామని చంద్రబాబు ప్రకటించారు. వైసీపీ హయాంలో రెవెన్యూ రికార్డులను అస్తవ్యస్తం చేశారని ఆరోపించారు. 'తల్లికి వందనం' హామీని పూర్తిగా నిలబెట్టుకున్నామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, చీఫ్ సెక్రటరీ, ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు హాజరయ్యారు. ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, రెండో ఏడాది లక్ష్యాలపై చర్చించారు. అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులతో తొలిసారి ఈ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

# ఏరో స్పేస్, డిఫెన్స్ రంగంలో రూ 22 వేల కోట్ల పెట్టుబడి చంద్రబాబు

**టీపీఎన్, అమరావతి :**

రక్షణ, అంతరిక్ష రంగంలో రాష్ట్రం భారీగా పెట్టుబడులు ఆకట్టుకునేలా ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సోమవారం వెలగపూడి సచివాలయంలో ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ 4.0 పై సీఎం సమీక్షించారు. ఈసమావేశంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, టీజీ భరత్, వాణిజ్యపరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ పాల్గొన్నారు. నూతన పాలసీ ముసాయిదాను త్వరితగతిన పూర్తిచేసి, ఆమోదం కోసం కేబినెట్ ముందు ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం ఎంతో కీలకమని, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం ద్వారా మరిన్ని సంస్థలను ఆకర్షించవచ్చని అభిప్రాయపడ్డారు ముఖ్యమంత్రి చంద్రబాబు. నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకునేలా స్పష్టమైన కార్యాచరణతో, పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకరంగా నూతన పాలసీ ఉండాలని ఆయన సూచించారు. కొత్త పాలసీ ద్వారా వచ్చే ఐదేళ్లలో రూ.50 వేల కోట్ల నుంచి లక్ష కోట్ల పెట్టుబడులు ఆకర్షించాలనే లక్ష్యం పెట్టుకోవాలని అధికారులకు నిర్దేశించారు. రక్షణ, ఏరోస్పేస్ రంగంలో నూతన సాంకేతికత, నవీన ఆవిష్కరణలకు కేంద్రంగా రాష్ట్రం మారేలా చర్యలు తీసుకోవాలన్నారు



సీఎం. దేశ రక్షణ, అంతర్గత శాంతి భద్రతలకు సంబంధించి భవిష్యత్‌లో విస్తృత అవకాశాలు ఉన్నాయని ఈ రంగాల్లో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకునే కొత్త పాలసీ దోహదపడాలని సీఎం అన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని భారత రక్షణరంగం వినియోగించుకుందని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో టెక్నాలజీ ప్రధాన పాత్ర పోషిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ తరహా సాంకేతికతను రక్షణ పరంగా వాడుకోవడంతో పాటు వాణిజ్య స్థాయిలో ఉత్పత్తి చేసి, దైనందిన జీవితంలో కూడా ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు సీఎం చంద్రబాబు. నేషనల్ సెక్యూరిటీకి ప్రాధాన్యత ఇచ్చేలా పలు మార్పులు సూచించారు. అందుకే రాష్ట్రంలో ఎంఎస్ఎంఈలను బలోపేతం చేసి.. అనుబంధ పరిశ్రమలలో ఉత్పత్తుల నాణ్యతలో బెంచ్‌మార్క్ ఉండేలా చూడాలన్నారు సీఎం చంద్రబాబు. అలాగే విలువ జోడింపు జరగడంతో పాటు మార్కెటింగ్‌బ్రాండింగ్ ముఖ్యమన్నారు. వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్ ఆశయం సాకారం కావాలని ముఖ్యమంత్రి చెప్పారు. మిగతా రాష్ట్రాల కంటే ఈ రంగంలోని ఎంఎస్ఎంఈలను ప్రత్యేకంగా ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందుకోసం ఏడాదికి ప్రత్యేకంగా రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయడంతో పాటు, లాజిస్టిక్స్ సబ్సిడీ వంటివి నూతన పాలసీలో పొందుపర్చాలన్నారు. విశాఖపట్నం శ్రీకాకుళంలో నావల్ క్లస్టర్. జగ్గయ్యపేటదొనకొండ ప్రాంతంలో మిస్సైల్, ఆయుధాల ఉత్పత్తులు, కర్నూలుఓర్వకల్లులో మానవ రహిత విమానాలు, డ్రోన్ల తయారీ ఏర్పాటు చేయాలన్నారు. లేపాక్షిమడకశిర క్లస్టర్‌లో ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, పరిశ్రమలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, తిరుపతిని రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ హబ్‌గా తీర్చిదిద్దాలని, అలాగే డీఆర్డీవో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ నెలకొల్పాలని ముఖ్యమంత్రి సూచించారు. మరోవైపు మడకశిర క్లస్టర్‌లో భారత్ ఫోర్జ్, ఎంఎండబ్ల్యు సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని, త్వరలోనే శంకుస్థాపన చేయనున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే సంస్థలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు సీఎం. ప్రస్తుతం రాష్ట్రంలో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగంలో 23 సంస్థలు తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని, వీటి ద్వారా ఇప్పటికే సుమారు 22 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు సమకూరాయని సమావేశంలో అధికారులు వెల్లడించారు. దీంతో 17 వేల మందికి ఉపాధి లభించిందన్నారు. ఈ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేందుకు అనువైన వ్యూహాలను సిద్ధం చేయాలని అధికారులకు సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు.

## అమరావతిలో మరో 10 సంస్థలకు భూముల కేటాయింపు

**టీపీఎన్, అమరావతి :**

ప్రపంచ స్థాయిలో రాజధాని అమరావతిని తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రాజధానిలో పెట్టుబడిదారులను ఆకర్షించాలనే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.ఈ క్రమంలోనే తాజాగా మరో 10 సంస్థలకు అమరావతిలో భూములు కేటాయించింది ప్రభుత్వం. గతంలో భూకేటాయింపులు చేసిన 4 సంస్థలకు కేటాయింపులలో మార్పులు చేశారు. అలాగే రెండు సంస్థలకు అమరావతిలో కేటాయించిన భూములను ఏపీ ప్రభుత్వం రద్దు చేసినట్లు ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. గత ప్రభుత్వం నిర్వాకం, మూడు రాజధానుల సిద్ధాంతం కారణంగా అమరావతి అంటే కొన్ని సంస్థలు భయపడి వెళ్లిపోయాయని మంత్రి నారాయణ అన్నారు. గతంలో భూమి కేటాయించిన సంస్థలు స్పందించని పరిస్థితిలో వాటికి కేటాయించిన స్థలాలను రద్దు చేసినట్లు చెప్పారు. మరోవైపు కొత్తగా 10 సంస్థలకు అమరావతిలో భూములు కేటాయిస్తూ మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుందని మంత్రి నారాయణ తెలిపారు. నాలుగు సంస్థలకు గతంలో చేసిన కేటాయింపుల్లో మార్పులు చేశామని కొత్తగా ఆరు సంస్థలకు కేబినెట్ సబ్ కమిటీ భూకేటాయింపులు చేసిందన్నారు. రాజధాని భూకేటాయింపుల మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో 16 అంశాలకు



గాను 12 అంశాలకు ఆమోదం లభించినట్లు తెలిపారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కు 2 ఎకరాలు, జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు 2 ఎకరాలు, స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు 5 ఎకరాలు, ఆంధ్రప్రదేశ్ కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్‌కు 3 ఎకరాలు కేటాయింపులను కొనసాగిస్తూ నిర్ణయం తీసుకుంది మంత్రివర్గ ఉపసంఘం. 2014 19లో గెయిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, అంబికా అగర్‌బత్తి సంస్థకు చేసిన భూకేటాయింపులు రద్దు చేసింది. ఆదాయ పన్ను శాఖకు 2 ఎకరాలు, ఏపీ గ్రామీణ బ్యాంక్‌కు 2 ఎకరాలు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 0.4 ఎకరాలు, ఇంటిలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి)కి 0.5 ఎకరాలు, బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్కు 0.5 ఎకరాలు, బీజేపీ కార్యాలయానికి 2 ఎకరాల చొప్పున భూమిని కేటాయిస్తూ కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంది.201419 మధ్య కాలంలో 130 సంస్థలకు అమరావతి రాజధాని పరిధిలో 1270 ఎకరాలు భూమిని కేటాయించారు. అయితే వాటిలో చాలా వరకూ భవనాలు నిర్మించలేదు. దాంతో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పట్లో అమరావతిలో భూములు కేటాయించిన సంస్థలతో సంప్రదింపులు జరుపుతోంది. ఇప్పటి వరకు కేటాయించిన భూముల్లో 6 నెలల్లో కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా చూస్తున్నామన్నారు. రాజధాని ప్రాంతంలో ఇప్పటివరకు ఇచ్చిన అన్ని వర్క్స్ టేకాఫ్ అయ్యాయని తెలిపారు. ప్రస్తుతం అమరావతిలో 10వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని చెప్పారు. ఈ క్రమంలోనే ఇప్పటివరకూ 64 సంస్థలకు 884 ఎకరాలు కేటాయించింది ప్రభుత్వం. సోమవారం మరో పది సంస్థలకు భూకేటాయింపులు జరిగాయి. దీంతో ఇప్పటి వరకూ మొత్తంగా 74 సంస్థలకు భూకేటాయింపులు చేసింది ఏపీ ప్రభుత్వం.

## చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి సిట్ నోటీసులు!

**టీపీఎన్, అమరావతి :**

ఆంధ్రప్రదేశ్‌లోని లిక్కర్‌స్కామ్‌లో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి కుటుంబం తీవ్ర ఆరోపణలను ఎదుర్కొంటోంది. ఈ కేసులో చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఇప్పటికే అరెస్టయ్యారు. తాజాగా, ఆయన కుమారుడు, చంద్రగిరి వైసీపీ ఇన్చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి విచారణకు హాజరుకావాలంటూ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో మోహిత్ రెడ్డిని 39వ నిందితుడిగా పోలీసులు పేర్కొన్నారు. చెవిరెడ్డి అరెస్టు సమయంలోనే మోహిత్ రెడ్డిని కూడా అదుపులోకి తీసుకుంటారని అంతా భావించారు. అయితే, శ్రీలంకకు వెళ్లేందుకు బెంగళూరు విమానాశ్రయంలో ఉన్న సమయంలో చెవిరెడ్డిని అడ్డుకొని సిట్ అదుపులోకి తీసుకుంది. తండ్రి అరెస్టుతో ఆందోళనకు గురైన మోహిత్ రెడ్డి అప్పటి నుంచి పరారీలో ఉన్నారు. ఆయన ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేయడంతో పాటు, తనపై నమోదైన కేసును క్వాష్ చేయాలంటూ మరో పిటిషన్‌ను హైకోర్టులో దాఖలు చేశారు.

బెయిల్ మరియు క్వాష్ పిటిషన్లపై సోమవారం హైకోర్టులో విచారణ జరగాల్సి ఉంది. అయితే, కోర్టు ప్రారంభానికి ముందే సిట్ అధికారులు మోహిత్ రెడ్డికి నోటీసులు జారీ చేశారు. ఈ నెల 25వ తేదీన తమ ముందు హాజరుకావాలని ఆ నోటీసుల్లో స్పష్టం చేశారు. ప్రస్తుతం పరారీలో ఉన్న



మోహిత్ రెడ్డి సిట్ విచారణకు హాజరవుతారా..? లేదా..? అన్నది చర్చనీయాంశంగా మారింది.

గత ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గం నుంచి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మోహిత్ రెడ్డి పోటీ చేశారు. ఈ సమయంలో లిక్కర్ స్కామ్‌కు సంబంధించిన డబ్బులు ఆయనకు అందినట్లు పోలీసులు ఆరోపిస్తున్నారు.

ఈ కేసులో ఏ1 నిందితుడు కసిరెడ్డి రాజశేఖరరెడ్డి నుంచి వివిధ మార్గాల ద్వారా చెవిరెడ్డి భాస్కరరెడ్డికి డబ్బులు చేరినట్లు సిట్ ఆరోపిస్తోంది. సుమారు రూ.250 కోట్లను చెవిరెడ్డి తీసుకొని, ఐదు జిల్లాల్లో వైసీపీ అభ్యర్థులకు పంచినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ అక్రమ డబ్బు తరలింపులో చెవిరెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డి కూడా పాలుపంచుకున్నట్లు సిట్ ఆరోపణలు చేస్తోంది.

చెవిరెడ్డి, ఆయన కుమారుడు మోహిత్ రెడ్డి పాత్రను నిర్ధారించేందుకు సిట్ గత కొన్ని రోజుల గూగుల్ లొకేషన్ డేటాను సేకరించినట్లు తెలుస్తోంది. ఈ ఆధారాల ఆధారంగా వారిపై చర్యలు తీసుకునేందుకు సిట్ సిద్ధమవుతోంది.

## చదువుకున్న యువత రాజకీయాల్లో రావాలి, దేశ సేవ చేయాలి: మంత్రి లోకేష్

**టీపీఎన్, బాపట్ల :**

బాగా చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావాలని..దేశానికి సేవ చేయాలని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా ఇంకొల్లులో పర్యటించారు మంత్రి లోకేష్. కళాశాల ప్రాంగణానికి విచ్చేసిన మంత్రి లోకేష్‌కు మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ హితేష్ చెంచురామ్ తదితరులు ఘనస్వాగతం పలికారు.

గంగవరం రోడ్డులో మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్‌ను లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన దగ్గుబాటి చెంచురామయ్య, దగ్గుబాటి నీలమోహన్ విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి లోకేష్ ప్రసంగించారు. మన జీవితంలో పుట్టినప్పటి నుంచి చివరి వరకు గురువులు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు లోకేష్. తాను పదో తరగతి వరకు భారతీయ విద్యాభవన్‌లో, ఇంటర్ లిటిల్ ఫ్లవర్‌లో చదివానని.. ఆనాటి ఉపాధ్యాయులు, ప్రొఫెసర్ రాజ్ రెడ్డి వంటి వారు ఎంతో మంది గురువులు ఇప్పటికీ తనకు సలహాలు, సూచనలు ఇస్తుంటారని తెలిపారు. అందుకే గురువులను దేవుడితో సమానంగా గౌరవించాలన్నారు. అలాగే మనల్ని షరతులు లేకుండా ప్రేమించేది అమ్మ మాత్రమే అని చెప్పారు లోకేష్. మారుమూల ప్రాంతంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయడంపై మంత్రి లోకేష్ ఆనందం వ్యక్తం చేశారు. పేదరికం నుంచి బయటపడాలంటే అద్భుతమైన విద్యను అందించాలి. ఆ విద్యతోనే జీవితాల్లో మార్పు వస్తుందన్నారు. ఈ విషయాన్ని దగ్గుబాటి వెంకటేశ్వరరావు తండ్రి, దూరదృష్టి కలిగిన దగ్గుబాటి చెంచురామయ్య 1980లలోనే గ్రహించి ఇంటర్, డిగ్రీ, పీజీ కళాశాలలు స్థాపించి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించారని కొనియాడారు. ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తూ పెదనాన్న దగ్గుబాటి వెంకటేశ్వరరావు, పెద్దమ్మ దగ్గుబాటి పురందేశ్వరి, వారి పిల్లలు హితేష్, నివేదిత అద్భుతమైన విద్యాసంస్థలు నెలకొల్పడాన్ని అభినందించారు. అధికారంతో సంబంధం లేకుండా దగ్గుబాటి వెంకటేశ్వరరావు నిరంతరం ప్రజల కోసం పనిచేయాలనే దృక్పథంతో ఈ సైనిక్ స్కూల్‌ను నెలకొల్పారని చెప్పారు. గతంలో ఎంపీగా, మంత్రిగా, ఎమ్మెల్యేగా ప్రజలకు ఎనలేని సేవలందించారన్నారు. ఇప్పుడు మూడో తరం ప్రతినిధిగా హితేష్ కూడా తాత, తండ్రి ఆశయాలను ముందుకు




తీసుకెళ్తున్నారని, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో పనిచేయడం ఆనందదాయకమన్నారు. ఈ పవిత్ర కార్యక్రమానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

పహల్గాం ఉగ్రదాడి ఘటనను ప్రధాని మోదీ ధీటుగా ఎదుర్కొని శత్రువులకు గుణపాఠం చెప్పారని అన్నారు. సైనికుల త్యాగాల వల్లే మనం సురక్షితంగా ఉన్నామని..అలాంటి గొప్ప సైనికులను అందించడానికే ఈ సైనిక్ స్కూల్ ఏర్పాటు అయిందన్నారు. విద్యార్థులు పరీక్షల్లో విఫలమైతే ఆత్మహత్యలు చేసుకోవద్దన్నారు మంత్రి లోకేష్. జీవితంలో ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయని.. కష్టమైన మార్గాన్నే ఎంచుకోని ముందు సాగాలన్నారు. తాను కూడా రెండు సవాళ్లు స్వీకరించినట్లు చెప్పారు. మొదటిది.. 40 ఏళ్లుగా గెలవని మంగళగిరిలో పోటీచేసి తొలిసారి ఓడినా, రెండోసారి కసితో పనిచేసి రాష్ట్రంలో మూడో అత్యధిక మెజారిటీతో గెలిచానన్నారు. విద్యా శాఖ బాధ్యతలు స్వీకరించి రెండో సవాల్ ఎదుర్కొంటున్నానని చెప్పారు. ప్రభుత్వ విద్య ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని, రాష్ట్ర విద్యావ్యవస్థను దేశం మొత్తం చూసేలా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు. అలాగే కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని, అనేక పెట్టుబడులు తీసుకువస్తున్నామని తెలిపారు. యువత బాగా చదువుకొని, జీవితంలో స్థిరపడి, దేశంలో మార్పు తీసుకురావడానికి, సేవ చేయడానికి రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సుందర్ పిచాయ్ తల్లి ఆయన కోసం ఎన్నో త్యాగాలు చేశారని చెప్పారు. అది విని తాను కూడా ఆశ్చర్యపోయాను అన్నారు. తల్లుల త్యాగాల వల్లే మనం చదువుకోగలుగుతున్నాం, ఈ స్థాయికి చేరుకుంటున్నామని చెప్పారు. అందుకే ప్రతి ఒక్కరూ తల్లులను గౌరవించాలన్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లే ముందు తప్పనిసరిగా తల్లి ఆశీర్వాదం తీసుకోవాలని విద్యార్థులకు హితవు పలికారు దగ్గుబాటి వెంకటేశ్వరరావు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, బాపట్ల ఎమ్మెల్యే వి.నరేంద్ర వర్మ, చీరాల ఎమ్మెల్యే ఎంఎమ్ కొండయ్య, మాజీ ఎమ్మెల్యే గరటయ్య, బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళీ, బాపట్ల ఎస్పీ తుషార్ డూడీ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల పక్షాన పోరాడేది కాంగ్రెస్సే : షర్మిల

**టీపీఎన్, తిరుపతి :**

రాష్ట్రంలో ప్రజల పక్షాన పోరాటం చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, మిగిలిన పార్టీలు బిజెపికి గులాం చేస్తున్నాయని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి దుయ్యబట్టారు. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అరాచక సైకోతనానికి ఆయన కారు కింద వ్యక్తి దుర్మరణ ఘటనే నిదర్శనమని షర్మిల ధ్వజమెత్తారు. రాష్ట్రంలో భవిష్యత్తులో జగన్మోహన్ రెడ్డి బలపరదర్శన శవ రాజకీయాల కార్యక్రమాలకు అనుమతి ఇవ్వరాదని షర్మిల రెడ్డి డిమాండ్ చేశారు. తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా శ్రీకాళహస్తికి విచ్చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు డాక్టర్ వైఎస్ షర్మిలారెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. స్థానిక నంది సర్కిల్ నుంచి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలికి కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికి బైక్ ర్యాలీతో పట్టణంలో ర్యాలీ చేస్తూ సభ వేదిక కు తీసుకువచ్చారు. ర్యాలీలో వస్తూ మార్గంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పుష్పమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల పక్షాన పోరాటం చేస్తుంది ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, టిడిపి జనసేన ఎన్ డి ఏ కూటమిలో చేరి మద్దతు పలుకుతుంటే, మోడీ దత్తపుత్రుడుగా జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. వీళ్ళకి ప్రజా సమస్యల కన్నా రాష్ట్ర అభివృద్ధి కన్నా మోడీని మోయడమే మిన్నగా మారిందని దుయ్యబట్టారు. రాష్ట్రానికి గత 11 నెలలుగా ప్రధాని నరేంద్ర మోడీ వెన్నుపోటు పొడుస్తుంటే ఈ పార్టీలు మోడీకి గులాం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. జగన్మోహన్ రెడ్డి బెట్టింగ్ లో ప్రాణాలు పోగొట్టుకున్న వ్యక్తి విగ్రహా ఆవిష్కరణ పేరుతో బలప్రదక్షిణ చేస్తూ తన కార్యకర్త కారు కింద పడి ఓ వ్యక్తి దుర్మరణం చెందిన కనీసం మానవత్వం లేని విధంగా వ్యవహరించి తన సైకో తనాన్ని చాటుకున్నాడని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి ఏనాడు బయట కనబడలేదని అధికారం పోగానే డబ్బు విరజల్లుతూ బల ప్రదర్శన పెరిటా శవ రాజకీయాలు చేస్తుంటే ఎందుకు అనుమతులు ఇస్తున్నారని ప్రశ్నించారు. భవిష్యత్తులో రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి బల ప్రదర్శన శవ రాజకీయాలకు అనుమతులు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్ కారు కింద పడి వ్యక్తి దుర్మరణం చెందిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని షర్మిల రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దామోదర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బాల గురువారెడ్డి కరీముల్లా పాల్గొన్నారు.

# మేమంతే .... మారమంతే!

- **నాయకుల లక్ష్య సాధనలో అధికారుల గిమ్మిక్కు?**




ప్రపంచ యోగా దినోత్సవం రాష్ట్రంలో కనీవినీ రీతిలో నెలరోజులు అట్టహాసంగా జరిపి ప్రధాని నరేంద్ర మోడీచే శెభాష్ అనిపించుకుంది ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. జూన్ 21 న జరిగిన కార్యక్రమం అనంతరం రాష్ట్రం రెండు వరల్డ్ రికార్డులని సొంతం చేసుకోవడమేగాక, 21 ప్రపంచ రికార్డులని కైవసం చేసుకుంది. ఈ వరల్డ్ క్లాస్ సక్సెస్ వెనుక అధికారులు, కృషి పెద్దదే అయినా , విమర్శలు కూడా త్రాసులో మరో వైపు కనిపిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్న సమయంలో ఇలాంటి నెల రోజుల పాటు యంత్రాంగం మొత్తం కలిసి, చేపట్టిన ఈ యోగాంధ్ర కార్యక్రమాలు రాష్ట్రం పై మరింత భారాన్ని వేస్తాయని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "మన జేబుకు చిల్లుందని పరువు తీసుకుంటే మనకి పెట్టుబడులు ఎలా వస్తాయ్" అన్నది ప్రభుత్వ నేతల మాటగా ఉంది. తాజా యోగాంధ్ర ప్రోగ్రాం సక్సెస్ పై వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాత్రం మురిసిపోతుంటే, మరోవైపు 'రిజిస్ట్రేషన్ల మాయాజాలం' ఇప్పుడు రాష్ట్రంలో హాట్ టాపిక్ గా మారింది. కొంచెం లోతుగా పరిశీలిస్తే, ప్రభుత్వాలు మారుతున్నా, అధికారుల స్టైల్ ఆఫ్ వర్క్ లో మార్పు కనిపించడం లేదు. ఇదే చివరకు ప్రభుత్వాలు కూలిపోయేంతవరకూ పరిస్థితిని కల్పిస్తోంది. గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హెల్త్ సెక్టార్ లోని ప్రతి కార్యక్రమానికి సంబంధించి లెక్కల గారడీలే అని పెదవి విరిచాయి అప్పటి ప్రతిపక్షాలైన ప్రస్తుత కూటమి పార్టీలు. ఏదేమైనా అధికారులు పేపర్ పై చూపే గారడీ అంకెలకే మురిసిపోయిన వైసీపీ నేతలు, ఆ పార్టీ అధినేతతో సహా ప్రెస్ మీట్లలో అదే పనిగా ఆ అంకెలన్నీ తమ ప్రతిభే అని చెప్పుకున్నారు. ప్రతిపక్షాల విమర్శలని పట్టించుకున్న పాపాన పోలేదు. చంటిగాడు లోకల్ అన్నట్లు, అధికారులు ఎప్పుడూ లోకలే, కేవలం నాయకులే తరచుగా మారుతుంటారు. "కీలక పదవిలో ఉన్న నాయకులని ప్రసన్నం చేసుకోవడం తెలిసి ఉంటే చాలు, నాయకుడి పల్స్ ఎరిగి ఉంటే చాలు, ఆయన అడుగులకు మడుగులొత్తితే చాలు, మనం సేఫ్, పార్టీలు వస్తుంటాయ్ పోతుంటాయ్" అనే తీరు అనేక మంది అధికారుల్లో స్పష్టంగా కనిపిస్తుంది. అయితే అదే అంకెల గారడీలు గత ప్రభుత్వాన్ని సాగనంపాయన్న విషయం ఆ పార్టీకి కానీ, ప్రస్తుతం ఉన్న కూటమి పార్టీలు గానీ గుర్తించినట్లు కనిపించడం లేదు. 11 వ ప్రపంచ యోగా దినోత్సవాన్ని, ఘనంగా జరపాలనే ఉద్దేశ్యంతో ప్రధాని నరేంద్ర మోడీ గారినే కార్యక్రమానికి ఆహ్వానించి మూడు లక్షలకు పైగా ఏకకాలంలో యోగాసనాలు వేసి ప్రపంచాన్ని ఔరా అనిపించేలా చేసింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. ఇదంతా ఒక ఎత్తైతే, రెండు కోట్ల మంది పైగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారనే విషయం పై ఇప్పుడు చర్చకు దారితీసింది. సిఎం పెట్టిన రెండు కోట్ల లక్ష్యాన్ని అధిగమించడానికి అధికారులు తొక్కని అడ్డదారి లేదు. ప్రజల ఆధార్ కార్డులని, ఇతర సోర్సెస్ అన్నింటినీ ఉపయోగించుకుని, లెక్కలు కోట్లు దాటేలా చేశారు. అమెరికాలో చదువుకుంటున్న విద్యార్థుల పేరుతో అతని కుటుంబ సభ్యులకి, భార్య పేరుతో భర్త వాట్సప్ కి, ఆఖరికి చనిపోయిన వారికి, భర్తని వదిలేసిన భార్య పేరుతో భర్తకి, ఇలా అడ్డగోలుగా వాట్సప్ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి మెసేజెస్ వెళ్ళినట్లు ఒక్కొక్కటిగా ఘటనలు వెలుగు చూస్తున్నాయి. వీటిపై మాట్లాడేందుకు అధికారులు విముఖత చూపిస్తున్నా, అసలు డేటా మిస్ యూజ్ అయ్యిందనేది ప్రజల్లో భయాందోళనలకు తెరతీసింది. " మా అబ్బాయి అమెరికాలోని అట్లాంటాలో ఉంటున్నాడు. అక్కడి ఒక యూనివర్శిటీలో ఎంఎస్ చేస్తున్నాడు, తన ఇండియా నెంబర్ వాట్సప్ ఉంది, కానీ తన పేరుతో యోగాంధ్ర కార్యక్రమానికి రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు నాకు మెస్సేజ్ వచ్చింది, నేను షాక్ కు గురయ్యాను. యూఎస్ కు ఫోన్ చేస్తే, తనకు తెలియదని మా అబ్బాయి చెప్పాడు. మరి కొడుకు పేరుతో తండ్రికి మెసేజ్ ఎలా వస్తుంది? నా డేటా ఎవరో మిస్ యూజ్ చేశారు" అని బాధితుడు ట్రూ పాయింట్ కి తెలిపాడు. తన పాలనలో చేసినవి మరచిపోయి, ఈ విషయాన్ని ఇప్పుడు ప్రతిపక్షం రాజకీయం చేసి , సోషల్ మీడియా లో రచ్చ చేసి తనకు అనుకూలంగా మార్చుకునే అవకాశం లేకపోలేదు. కానీ మార్పు అమాయకంగా తలలూపే ప్రజల్లో రావాలి. డేటా ఎలా వాడారూ అంటే, అధికారులు కచ్చితంగా క్లారిటీ ఇవ్వరు, పైగా దీనిని మసి పూసి మారేడుకాయ చేస్తారు. కానీ చెడ్డ పేరు మాత్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికే అన్న విషయాన్ని నాయకులు గుర్తించాలి. అనవసరంగా హడావుడిగా అతి పెద్ద టార్గెట్ పెట్టి అధికారులని ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువులు నీళ్ళు తాగించే బదులు, అందుబాటులో ఉన్న టార్గెట్ లనే పెడితే, ఇలాంటి పక్కదోవ పనులపై అధికారులుదృష్టి సారించరు. అందులో అనుమానం లేదు. ఇక బాల్ నాయకుల కోర్టులోనే ఉంది. అధికారులనే అమాయకంగా నమ్మేస్తారో, లేక తప్పుని సరిదిద్దుకుంటారో నాయకుల విజ్ఞతకి వదిలేయడం మినహా ఇప్పుడు ఎవరూ ఏమీ చేయలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది.

# ధర్మవరం డివిజన్‌లో కొత్త కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు పునాది..!

- **వ్యవసాయ రంగ అభివృద్ధికి మంత్రి సత్య కుమార్ యాదవ్ కీలక చొరవ**
- **మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో కొత్తగా కృషి విజ్ఞాన కేంద్రం**

**టీపీఎన్, ధర్మవరం :-**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రేరణ, సహకారంతో ధర్మవరం డివిజన్‌లో ఒక కొత్త అభివృద్ధి కార్యక్రమం పునాదులు వేసుకుంది. వ్యవసాయరంగ అభివృద్ధికి, రైతులకు శాస్త్రీయ పద్ధతులు అందుబాటులోకి తెచ్చేందుకు సత్యసాయి జిల్లాలోని బత్తలపల్లి మండలం, అప్పెరచేరువు గ్రామంలో కొత్త కృషి విజ్ఞాన కేంద్రం (KVK) స్థాపనకు దిశా నిర్దేశం జరిగింది. ఈ నేపథ్యంలో, మంత్రి సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టి, డాక్టర్ వై.ఎస్.ఆర్ తోటగతి విశ్వవిద్యాలయం ద్వారా నిపుణుల కమిటీని నియమించింది. ఈ కమిటీ స్థల పరిశీలన, మన్నెం ఆరోగ్యం, నీటి వనరులు, రహదారి సౌలభ్యం వంటి అంశాలపై అధ్యయనం చేసి నివేదికను జూలై 1, 2025 లోగా సమర్పించనుంది. ఈ కమిటీకి డా. సి. మధుమతి (అసోసియేట్ డైరెక్టర్, రాయలసీమ జోన్, తిరుపతి) ఛైర్మన్‌గా, డా. కె. సుబ్రమణ్యమ, డా. ఎం. శివ ప్రసాద్ మరియు డా. ఎం. బాలకృష్ణ సభ్యులుగా ఉన్నారు. వారు త్వరలోనే గ్రామాన్ని సందర్శించి అవసరమైన అన్ని అంశాలపై అధ్యయనం చేపట్టనున్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, రైతుల అభివృద్ధి నా ప్రథమ లక్ష్యం. కేవలం ఆరోగ్యరంగమే కాదు - వ్యవసాయ రంగాన్ని కూడా శక్తివంతం చేయాలనే దృక్పథంతో కృషి చేస్తున్నాం. కృషి విజ్ఞాన కేంద్రం రైతులకు శాస్త్రీయ మార్గదర్శకాలతో పాటు ప్రత్యక్ష సహకారాన్ని అందించనుంది. ఇది ధర్మవరం నియోజకవర్గంలో వ్యవసాయరంగానికి మేలు కలిగించే గొప్ప ముందడుగు. ఈ కేంద్రం ద్వారా గ్రామీణ రైతులకు శిక్షణ కార్యక్రమాలు, పంటల మార్గదర్శకాలు, మన్నెం పరీక్షలు, కొత్త విత్తనాల ప్రదర్శనలు, సాగు సాంకేతికతలపై సూచనలు వంటి సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ మహత్తర ప్రయత్నం ధర్మవరం ప్రాంతంలో వ్యవసాయరంగ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుందని, స్థానిక రైతాంగం దీనివల్ల నేరుగా లాభపడతుందని విశ్వాసం వ్యక్తమవుతోంది.



# భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని దుర్గగుడి అభివృద్ధి పనులు..!

- **శ్రీ కనక దుర్గమ్మవారి ఆలయం అభివృద్ధి మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష**
- **దుర్గమ్మ గుడి అభివృద్ధికి విజన్ 2047**
- **భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మాస్టర్ ప్లాన్**
- **భక్తుల మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి**

**టీపీఎన్, విజయవాడ :**



శ్రీ కనక దుర్గమ్మవారి ఆలయానికి విచ్చేసే భక్తులకు కావాల్సిన మౌళిక సదుపాయాలు, వసతులు కల్పించేందుకు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మాస్టర్ ప్లాన్ తయారు చేయనున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి , ఎంపీ కేశినేని శివనాథ్ శివనాథ్ తెలిపారు. అమ్మవారి ఆలయం లో పెండింగ్ ఉన్న మాస్టర్ ప్లాన్ పై, కేంద్ర ప్రభుత్వ ప్రసాదం స్కీమ్ పనుల పురోగతిపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ తో పాటు జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వినయ్ చంద్, దేవాదాయ శాఖ కమిషనర్ కే రామచంద్ర మోహన్, దుర్గా ఆలయం ఈవో వీకే సీనా నాయక్ పాల్గొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఈవో శీనా నాయక్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఆలయ మాస్టర్ ప్లాన్ వివరించారు. సమీక్షా సమావేశం ముగిసిన తర్వాత మాస్టర్ ప్లాన్ అమలుకు చర్యలు తీసుకుంటున్న క్రమంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ఆలయ అధికారులతో కలిసి సోమవారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. అనంతరం మీడియా సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ దుర్గమ్మ ఆలయాన్ని ఆధ్యాత్మికతతో పాటు ఆధునికతను అనుసంధానం చేసి దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికలను రూపొందిస్తున్నామని అన్నారు . అన్ని విభాగాలను అనుసంధానం చేసి సమన్వయంతో దుర్గమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఇంద్ర కీలాద్రి అభివృద్ధి కి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు చరిత్ర లో నిలిచి పోతాయన్నారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని 50 సంవత్సరాల వరకు భక్తుల అవసరాలకు ఉపయోగ పడే విధంగా ఆలయ అభివృద్ధి పనులు చేయబోతున్నట్లు తెలిపారు. ఇందుకోసం దేవదాయ శాఖ, ఆలయ ఇంజనీరింగ్ శాఖ తయారు చేసిన మాస్టర్ ప్లాన్ చూడటం జరిగిందన్నారు. ఈ నెల 28వ తేదీ నిర్వహించబోయే సమీక్షా సమావేశంలో మాస్టర్ ప్లాన్ అమలు పై సమగ్రంగా ముందుకు వెళతామన్నారు. భక్తుల సౌకర్యమే ప్రధాన కర్తవ్యం గా మాస్టర్ ప్లాన్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. . ప్రసాద్ పథకం అమలు కోసం కేంద్రంలో ఉన్నత స్థాయిలో సంప్రదింపులు జరుపుతున్నానని, త్వరలో శుభ వార్త వింటామన్నారు..దుర్గమ్మ గుడి పరిసరాలలో ఆధ్యాత్మికతను పెంపొందించి పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా అనుకూల కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని రాబోయే యాబై ఏళ్ల అవసరాలకు తగ్గట్లు శాశ్వత ప్రాతిపదికన పలు అభివృద్ధి పనులను చేపట్టేందుకు బృహత్తర ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లో భాగంగా దుర్గమ్మ ఆలయం లో భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలను కల్పించడానికి కుమ్మరిపాలెం సెంటర్ నుంచి ఆలయానికి అనుసంధానంగా ఘాట్ రోడ్డు ఏర్పాటు ,క్యూ లైన్ల ఆధునీకరణ,వాహనాల పార్కింగ్, ప్రసాదాల పోటు, అన్నప్రసాద కేంద్రం, కేశఖండనశాల, వెయిటింగ్ హాల్, రెస్ట్ రూమ్స్, ఎస్కలేటర్లు , లిఫ్టు తదితర అభివృద్ధి పనులను శాశ్వతంగా నిర్మాణం చేపట్టేలా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని తెలిపారు దుర్గమ్మ గుడి అభివృద్ధికి సంబంధించిన డిపిఆర్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు పరిశీలించి ఆలయ అభివృద్ధిపై సలహాలు సూచనలను అందజేస్తున్నారని వెల్లడించారు. పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి నేతృత్వంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ ఆఫ్ విజయవాడ వారిచే బృహత్తర ప్రణాళిక రూపొందిస్తున్నారని అన్నారు. ఈ నెల 28వ తేదీన ఎమ్మెల్యే సుజనా చౌదరి సమక్షంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి సమగ్రమైన ప్రణాళికను సిద్ధం చేస్తామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కోటేశ్వరరావు, రాంబాబు, సిద్ధార్థ కళాశాల డైరెక్టర్ బీ పాండురంగారావు, రిటైర్డ్ ఇంజనీర్ నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు




# కార్యకర్తల కష్టం మీదే పార్టీ భవిష్యత్తు : యనమల

**టీపీఎన్, తుని :**

నాయకులు కార్యకర్తల కృషి మీదే పార్టీ భవిష్యత్ ఆధారపడి ఉందని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు తెలిపారు. సోమవారం తేటగుంట పార్టీ కార్యాలయంలో సంస్థాగత అనుబంధ కమిటీల నియామకం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో యనమల మాట్లాడుతూ తుని నియోజకవర్గంలో 8,000 మందికి వివిధ రకములైన పదవులను కేటాయించడం జరిగిందన్నారు పదవులు రానివారు నిరాశ చెందవద్దని తెలిపారు రెండు సంవత్సరాల పాటు ఈ పదవులు కొనసాగుతాయని అనంతరం కొత్తవారికి అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు అసాంఘిక కార్యకలాపాలకు అనుమతించేది లేదని అటువంటి ఉద్దేశం ఉన్న వారు ఎవరైనా సరే తన వద్దకు రావద్దని తేల్చి చెప్పారు అనంతరం పార్టీ పరిశీలకులు బొండా సత్యనారాయణ పెద్దిరెడ్డి చిట్టిబాబు తుని పట్టణ మూడు మండలాల పదవులకు సంబంధించిన అభ్యర్థులను ప్రకటించారు దీనికి నాయకులు కార్యకర్తలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు తుని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా చింతమనీడి నాగ సోమరాజు, తొండంగి మండలానికి చొక్కా అప్పారావు కోటనందూరు మండలానికి పోతల సూరిబాబు తుని టౌన్ అధ్యక్షురాలుగా కుసుమంచి శోభారాణి పేర్లను ప్రకటించి పార్టీ అధిష్టానానికి అందజేస్తామన్నారు త్వరలోనే వీరి నియామకం పట్ల అనుమతులు రావడం జరుగుతుందని తెలిపారు యనమల రాజేష్ సుర్ల లోవరాజు మోతుకూరి వెంకటేష్ యనమల లక్ష్మణ రావు అరిగెల నరసింహమూర్తి లంక సునీల్ రాము నాయుడు కూరపాటి రఘు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వం విజయోత్సవ సభ జరపడం హాస్యాస్పదం..!

- ఏమి ఘన కార్యం సాధించారని?
- పీసీసీ సీనియర్ నేత డాక్టర్ ఎన్ తులసి రెడ్డి



**టీపీఎన్, కడప :**

ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా జూన్ 23 న అమరావతిలో విజయోత్సవ సభ జరపాలని టిడిపి కూటమి ప్రభుత్వం నిర్ణయించడం హాస్యాస్పదమని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. అయిపోయిన పెళ్లికి మేళం వాయించినట్లుంది అన్నారు. జూన్ 12 వ తేదీకి ఏడాది అయిపోయింది. ఆరోజు విజయోత్సవ సభ జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అహ్మదాబాద్ విమాన ప్రమాదం వల్ల నిర్వహించ లేదు. అయినప్పటికీ కోట్ల రుపాయలు ఖర్చు పెట్టి ప్రచార ప్రసార సాధనాల్లో ప్రకటనలిచ్చింది ప్రభుత్వం. ఈ నేపథ్యంలో కోట్లు ఖర్చు పెట్టి 23 వ తేదీన మళ్ళీ విజయోత్సవ సభ జరపడం అవసరమా? అయినా ఏమి ఘన కార్యాలు చేశారని విజయోత్సవ సభ జరపాలనుకుంటున్నారని తులసి రెడ్డి సూటిగా ప్రశ్నించారు. కేవలం సంవత్సర కాలంలో ఒకటిన్నర లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసినందుకా..! విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో 15480 కోట్ల రూపాయల అదనపు భారం విద్యుత్ వినియోగదారులమీద మోసి వీర బాదుడు బాధినందుకా...! మండలానికి నాలుగు మద్యం షాపులు, నలభై బెల్టు షాపులు అన్నట్లు మద్యం పాలసీని చేసి ఇంటికొక త్రాగుబోతును తయారు చేస్తున్నందుకా? రాష్ట్రాన్ని మద్యాంధ్ర ప్రదేశ్ గా తయారు చేసినందుకా? రాష్ట్రాన్ని డ్రగ్గాంధ్ర ప్రదేశ్ గా,గంజాయి ఆంధ్ర ప్రదేశ్ గా మార్చినందుకా..! నిరుద్యోగ భృతి చెల్లించకుండా యువతను నమ్మించి మోసగించినందుకా..! అన్నదాత సుఖీ భవ హామీని అమలు చేయకుండా అన్నదాతలను నమ్మించి మోసాగించినందుకా..! ఆడ బిడ్డ నిధిని అమలు చేయకుండా ఆడబిడ్డలను నమ్మించి మోసగించినందులకా..! యస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని చెప్పి అమలు చేయనందుకా..! ఉపాధ్యాయుల. ఉ ద్యోగుల సమస్యలు పరిష్కరించ నందుకా...! రాష్ట్రానికి సంజీవినీ లాంటి ప్రత్యేక హోదా సాధించనందుకా..! రాయల సీమకు, ఉత్తరాంధ్ర కు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీ సాధించనందుకా..! కడప జిల్లాలో

## కూటమి ఏడాది పాలన వేళ.. ఉమ్మడి కడప జిల్లాలో షాక్..!

- వైసీపీలోకి టీడీపీ సీనియర్ నేత సుగవాసి బాలసుబ్రమణ్యం
- 25న తాడేపల్లెలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ సమక్ష్యంలో చేరిక
- గత ఎన్నికల్లో రాజంపేట నుంచి పోటీ చేసి ఓటమి.
- అనంతరం పార్టీలో పరిణామాలతో ఇటీవలే టీడీపీకి రాజీనామా ......



**టీపీఎన్, కడప :**

ఉమ్మడి కడప జిల్లాలో రాజకీయం వేగంగా మారింది. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుంది. సర్వే సంస్థలు ఇస్తున్న నివేదికలు సంచలనంగా మారాయి. వైసీపీ లక్ష్యంగా టీడీపీ నేతలు వ్యూహాలు అమలు చేస్తూంటే... ఇటు వైసీపీ కౌంటర్ రాజకీయం మొదలు పెట్టింది. ఇదే సమయంలో పార్టీలకు రాజీనామాల.. ఇతర పార్టీల్లో చేరికలు ఊపందుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే టీడీపీలో ఆవిర్భావం నుంచి పని చేస్తూ.. తాజాగా పార్టీకి రాజీనామా చేసిన సీనియర్ నేత సుగవాసి బాలసుమణ్యం ఇప్పుడు వైసీపీలో చేరేందుకు రంగం సిద్దమైంది. రాయలసీమలో సామాజిక సమీకరణాల్లోనూ ఈ చేరిక కీలకంగా మారనుంది.

**ఈ నెల 25న వైసీపీలోకి సుగవాసి బాలసుబ్రహ్మణ్యం ..**

రాజంపేట అసెంబ్లీ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిన సుగవాసి బాలసుబ్రహ్మణ్యం ఈ నెల 25న తాడేపల్లిలో మాజీ సీఎం వైఎస్ జగన్ సమక్షంలో వైసీపీలో చేరనున్నారు. 'నా తండ్రి పాలకొండ్రాయుడు పశ్చాత్తాపంలో నుంచి, వారి ఆవేదనలో నుంచి పుట్టిన మనోభావాలకు ప్రతిరూపమే ఈ నిర్ణయం' అని బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు. ఇటీవలే ఆయన టీడీపీకి రాజీనామ చేసిన విషయం తెలిసిందే.

**వైసీపీ నుంచి హామీ**

ఇక, పాలకొండ్రాయుడు రాజకీయ వారసుడిగా బాలసుబ్రమణ్యం 2024 ఎన్నికల్లో రాజంపేట అసెంబ్లీ స్థానం నుంచి పోటీచేసి ఓడిపోయారు. ఎన్నికల ఫలితాల తర్వాత బాలసుబ్రమణ్యం కొద్దిరోజులు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు, ఆ తర్వాత పార్టీకి దూరంగా ఉంటున్నారు. నియోజక వర్గంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు.. ఫిర్యాదులు చేసినా పట్టించుకోవటం లేదనే మన స్థాపంతో ఈ మధ్య కాలంలో బాల సుబ్రమణ్యం పార్టీకి రాజీనామా చేస్తూ చంద్రబాబుకు లేఖ రాసారు. ప్రజలు.. తన మద్దతుదారుల సూచన మేరకు రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. అయితే, వైసీపీ ముఖ్య నేతలతో చర్చల తరువా తనే బాల సుబ్రమణ్యం రాజీనామా చేసినట్లు జిల్లాలో ప్రచారం సాగుతోంది.

**బలమైన సామాజికవర్గం నేతగా ..**

రాజంపేట మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడు చంద్రబాబు.. వైఎస్సార్ సమకాలీకుడు. బలమైన సామాజికవర్గం నేతగా గుర్తింపు పొందారు. సుగవాసి పాలకొండ్రాయుడు 1978 ఎన్నికల్లో రాయచోటి నుంచి జనతా పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 1983లో మళ్లీ రాయచోటి నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు. అనంతరం టీడీపీలో చేరి 1984 ఎన్నికల్లో రాజంపేట ఎంపీగా పోటీచేసి గెలుపొందారు. 1999, 2004 ఎన్నికల్లో వరుసగా రాయచోటి నుంచి ఎమ్మెల్యే అయ్యారు. అయన రాజకీయ వారసుడిగా బాలసుబ్రమణ్యం 2024 ఎన్నికల్లో రాజంపేట అసెంబ్లీ స్థానం నుంచి పోటీచేసి ఓడిపోయారు. ఎన్నికల ఫలితాల తర్వాత బాలసుబ్రమణ్యం కొద్దిరోజులు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు, ఆ తర్వాత పార్టీకి దూరంగా ఉంటున్నారు. నియోజక వర్గంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు.. ఫిర్యాదులు చేసినా పట్టించుకోవటం లేదనే మన స్థాపంతో ఈ మధ్య కాలంలో బాల సుబ్రమణ్యం పార్టీకి రాజీనామా చేస్తూ చంద్రబాబుకు లేఖ రాసారు. ప్రజలు.. తన మద్దతుదారుల సూచన మేరకు రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. అయితే, వైసీపీ ముఖ్య నేతలతో చర్చల తరువా తనే బాల సుబ్రమణ్యం రాజీనామా చేసినట్లు జిల్లాలో ప్రచారం సాగుతోంది.

**టీడీపీ నుంచి వైసీపీలోకి..**

జగన్ సొంత జిల్లాలో టీడీపీ సీనియర్ నేత సుగవాసి బాలసుబ్రమణ్యం వైసీపీలో చేరేందుకు రంగం సిద్దమైంది. సీమలో సామాజిక సమీకరణాల్లోనూ ఈ చేరిక కీలకంగా మారుతోంది. రాయచోటి లో నాలుగు దశాబ్దాలుగా టీడీపీకి పట్టుగొమ్మ లాంటి కుటుంబంగా గుర్తింపు ఉంది. టీడీపీ ఆవిర్భావం నుంచి టీడీపీకి వెన్నుదన్నుగా నిలిచిన ఈ కుటుంబం ఇప్పుడు వైసీపీలో చేరేందుకు రంగం సిద్దం చేసుకోవడంతో ఉమ్మడి జిల్లాలో రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.

## యువత గోడు పట్టని కూటమి ప్రభుత్వం..!

- వైసీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో యువత పోరు
- జెండా ఊపి యువత పోరు.. కార్యక్రమాన్ని ప్రారంభించిన.. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి
- యువత సమస్యలపై వినూత్న రీతిలో రిక్షా తొక్కుతూ నిరసన
- నెల్లూరు ఓల్డ్ జడ్పీ ఆఫీస్ నుంచి కలెక్టరేట్ వరకు సాగిన ర్యాలీ

**టీపీఎన్, నెల్లూరు :**

అధికారంలోకి రాగానే యువతకు 3 వేల రూపాయల నిరుద్యోగ భృతి, ఏడాదికి 5 లక్షల ఉద్యోగాలు.. కల్పిస్తామని చెప్పిన చంద్రబాబు.. ఈరోజు ఆ హామీలన్ని మరచి.. అధికారంలోకి రాగానే యువతను వెన్నుపోటు పొడిచారని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి ఆరోపించారు. చంద్రబాబు నాయుడి జీవితం అబద్దాల పుట్ట అని అన్నారు. ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చంద్రబాబు దుర్మార్గపు పాలనపై పుస్తకం విడుదల చేయడం జరిగిందని.. అదే చంద్రబాబు జీవితంలో ఇప్పటివరకు చేసిన తప్పులను లెక్కిస్తూ పుస్తకాలను రచిస్తే.. అబద్ధాలు చంద్రన్న మోసాల బాబు అని ఊరికో లైబ్రరీ పెట్టాల్సి వస్తుందన్నారు. రెండు లక్షల 50 వేల మంది వాలంటీర్లకు.. అబద్ధపు హామీలు..ఇచ్చి మోసం చేశారని.. అలాగే ఏడాదికి ఐదు లక్షల ఉద్యోగాలు ఇస్తామని యువతను చంద్రబాబు మోసం చేశారని తెలిపారు. మరోపక్క రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతుంటే.. చంద్రబాబు జబర్దస్త్ స్కిట్లతో ఎంజాయ్ చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఆడబిడ్డలపై హత్యలు,మానభంగాలు పెచ్చు మీరిపోయాయని.. వాటిని నిలువరించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈరోజు చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మి నిలువునా మోసపోయామని ప్రజలు గ్రహించి.. .. మళ్ళి ఈ రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి సంక్షేమ పాలనను తెచ్చుకోవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన వైఖరి మార్చుకొని.. యువతకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని.. లేదంటే భవిష్యత్తులో వైఎస్ఆర్సిపి మరింత ఉధృతంగా పోరుబాట సాగిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## సీపీ యువత పోరులో ఉద్రిక్తత..!

**పీఎన్, ఏలూరు :**

వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన యువత పోరు కార్యక్రమంలొ ఏలూరులో సోమవారం ఉద్రిక్తత నెలకొంది. నాయకులు, కార్యకర్తలు కలెక్టరేట్ వైపు చొచ్చుకు వెళ్ళేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అంతకు ముందు వైసీపీ జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు, రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, రాష్ట్ర యువత అధ్యక్షులు జక్కంపూడి రాజ, ఏలూరు జిల్లా యువత అధ్యక్షులు కామిరెడ్డి నాని, వైసీపీ నేత జయప్రకాశ్ నాయకత్వంలో ఏలూరు నగర వీధుల్లో పాదయాత్ర చేశారు. ఫైర్‌స్టేసన్ నుండి కలెక్టరేట్ కు చేరుకున్న కార్యకర్తలు నాయకులు, అక్కడ బారికేడ్లను తోసుకుని కలెక్టరేట్ వైపు వెళ్లేందుకు యత్నించారు. యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు, నిరుద్యోగ భృతి కల్పిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం ఏడాది గడిచినా దాని ఊసు పట్టించుకోవడం లేదని నేతలు దుయ్యబట్టారు. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం మరియు నిరుద్యోగ భృతి ఇస్తాం అని సంవత్సర కాలంగా మోసం చేస్తున్నందున వాటిని వెంటనే అమలు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. బారికేడ్లను తోసుకువెళ్ళేందుకు నాయకులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో ఇరువురికి మధ్య వాగ్యుద్ధం నడిచింది, ఎట్టకేలకు పోలీసులు వైసీపీ ప్రతినిధులను మాత్రం వెళ్ళేందుకు అనుమతించారు. దీంతో ఉద్రిక్తత సడలింది. వైసీపీ నాయకులు కలక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్విని కలిసి వినతిపత్రం సమర్పించారు.



# ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తాం : మంత్రి నాదెండ్ల మనోహర్

- **ఈ ఏడాది జిల్లాలో 15వేల హెక్టార్లో ఆయిల్ ఫామ్ సాగు టార్గెట్**
- **ఆయిల్ ఫామ్ సాగుచేసే రైతులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం సహకారం**
- **జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయిలో మోనిటరింగ్ కమిటీ ఏర్పాటు..**

**ఏలూరు/పెదవేగి, జూన్, 18:**



ఏలూరు జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు పెద్దఎత్తున ప్రోత్సహించే దిశగా ఈఏడాది 15 వేల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ పంట విస్తరించాలనే లక్ష్యంగా ప్రణాళిక సిద్ధం చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.
బుధవారం పెదవేగిలోని ఇండియన్ ఇస్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ పరిశోధన కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు మరియు ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రోసెసర్లతో ఆయిల్ ఫామ్ పరిశోధనా, అభివృద్ధి కార్యకలాపాలను మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్షించారు. కొత్త అధిక దిగుబడినిచ్చే రకాలు, కోకో వంటి అంతర్ పంటల అవగాహన డెల్టా భూముల్లో ఆయిల్ ఫామ్ ప్రోత్సహించడం వరి, పొగాకు, తదితర పంటల నుండి పంట వైవిధ్యీకరణ ఆయిల్ పామ్ లో యాంత్రీకరణను ప్రోత్సహించడం మొదలైన వాటిపై సమావేశంలో సమీక్షించారు.
ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోనే పెదవేగిలోని ఆయిల్ పామ్ పరిశోధనా కేంద్రం ఉన్నతమైన స్థానంలో ఉందన్నారు. ఈ కేంద్రం ద్వారా అనేక మంది రైతులకు ఆయిల్ ఫామ్ ప్రోసెసర్లకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కేంద్రంలో దాదాపు 29 మంది శాస్త్రవేత్తలు ఉన్నారన్నారు. చక్కటి మౌలిక సదుపాయాలతో ఏలూరు జిల్లాలో ప్రత్యేకంగా పెదవేగి మండలంలో 250 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంట పరిశోధన, టిష్యూకల్చర్ తదితర అంశాలు జరుగుతున్నాయన్నారు. ఇక్కడ రైతాంగానికి ఎక్కువ దిగుబడులు వచ్చే ప్రక్రియను, వివిధ పరిశోధనలను సంస్థ డైరెక్టర్ డా. కంచర్ల సురేష్‌లోతుగా వివరించడం జరిగిందన్నారు. ప్రధానంగా ఉన్న 5 కంపెనీల ప్రతినిధులతో, శాస్త్రవేత్తలతో సుదీర్ఘంగా ఆయిల్ ఫామ్ పంటసాగుపై సమీక్షించడం జరిగిందన్నారు. రైతాంగం పంటసాగులో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించామన్నారు. అభివృద్ధిలో జిల్లాను 5వ స్థానం నుంచి 3 వ స్థానంకు తీసుకువెళ్లేందుకు కృషిచేస్తున్నామన్నారు. జిడిపి పెరిగేందుకు ఉధ్యానశాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంట మరింత విస్తరించాలని, రైతులను ప్రోత్సహించే విషయంపై గౌ. ముఖ్యమంత్రి సమక్షంలో అనేక సందర్భాల్లో చర్చించడం జరిగిందన్నారు. ఈఏడాది 5 వేల హెక్టార్ల నుండి 15 వేల హెక్టార్లకు ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని టార్గెట్ గా నిర్ణయించామన్నారు. దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రబాకర్ ఆయిల్ ఫామ్ పంటసాగులో పంట సమస్యలను వివరించారని, డెల్టా ప్రాంతంలో కూడా ఆయిల్ ఫామ్ పంట సాగును ప్రోత్సహించేందుతు చర్యలు తీసుకోవాలని కోరారన్నారు. పంటసాగులో రైతులు ఎదుర్కొంటున సమస్యల పరిష్కారంలో, క్షేత్రస్థాయిలో వాస్తవ సమాచారం అందరితో పాలుపంచుకోవడంలో కొంత జాప్యం కనబడుతుందన్నారు. దీనిని పరిష్కరించేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయిలో మోనాటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. రైతు సహాయకేంద్రంలో సిబ్బంది, క్షేత్రస్థాయిలో పర్యటించే హార్టికల్చర్ ఫీల్డ్ విస్తర్ణాధికారులతో పాటు ప్రధానమైన 5 ప కంపెనీల ప్రతినిధులు పెదవేగి ఆయిల్ ఫామ్ పరిశోదన కేంద్రం సహకారంతో శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ప్రతినెలా ఒక సమావేశం ఏర్పాటుచేసి సమస్యలు ఏమైనా ఉంటే వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పురుగుల నివారణకు ఎటువంటి ఎరువులు వినియోగించాలి, డ్రిప్ ఇరిగేషన్ తదితర అంశాలపై కూడా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం చాలా దారుణంగా ఆయిల్ ఫామ్ కు ఒక రూపాయి కూడా సబ్సిడీ ఇవ్వకుండా రైతులను మోసం చేసిందని, అదే విధంగా ఆయిల్ ప్రొడ్యూసర్లను కూడా మోసం చేసి సుమారు రూ. 54 కోట్లు బకాయిలు పెట్టిందని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఎంతవరకు ప్రభుత్వం తరపున నిలబడగలమో పరిశీలిస్తామన్నారు. ఇటువంటి పొరపాటు ఇక జరుగకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఆధునిక వ్యవసాయ పరికరాలు, రైతులు కష్టపడి తెచ్చుకున్న మొక్కలకు సంబంధించి రైతులకు అందించాల్సిన సబ్సిడిలో ఎటువంటి జాప్యం లేకుండా నూరుశాతం కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా చేసుకోగలిగితే డెల్టా ప్రాంతంలో కూడా ఆయిల్ ఫామ్ సాగును విస్తరించుకొవడంతోపాటు ఇతర జిల్లాల్లో కూడా రైతులను ప్రోత్సహించేందకు వీలు కలుగుతుందన్నారు. అదే విధంగా 2027వరకు ఉన్న జాతీయ ఆయిల్ మిషన్, ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆలోచనలు మేరకు ఖచ్చితంగా ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫామ్ సాగులో దేశంలో సింహభాగంలో నిలుస్తుందన్నారు. కేంద్రం నుండి రావల్సిన సబ్సిడీలను ప్రోత్సహక విధానాన్ని అందిపుచ్చుకుని మన ప్రాంతంలో మెరుగైన ఆయిల్ ఫామ్ సాగును తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తామన్నారు.



## మరింత సులువుగా
# వరసిద్ధి వినాయకుని దర్శనం

- **కాణిపాకంలో ఆర్‌జేసీ చంద్రశేఖర్ ఆజాద్ పర్యటన**
- **భక్తులకు కల్పించే సౌకర్యాలపై ఆర్‌జేసీ ఆరా**

కాణిపాకం: స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తిరుపతి దేవదాయ శాఖ ఆర్‌జేసీ చంద్రశేఖర్ ఆజాద్ తెలిపారు. శ్రీ స్వామి వారి దేవస్థానం నందు భక్తులకు వసతి మౌలిక సదుపాయాలపై పరిశీలించిన తిరుపతి దేవదాయ శాఖ ఆర్‌జేసీ చంద్రశేఖర్ ఆజాద్, దేవస్థానము ఈవో పెంచల కిషోర్‌తో కలిసి శ్రీ స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. క్యూలైన్లు, లడ్డు పోటు, పడితరం స్టోర్, అన్నదానం, సీసీ కెమెరాల రూమ్ పరిశీలించారు. ఈవో కార్యాలయం మీటింగ్ హాలులో జిల్లాలోని వివిధ చిన్న దేవాలయాలు విచ్చేసిన ఈవోలు, అధికారులతో మౌలిక సదుపాయాలపై సమావేశం నిర్వహించి ఆలయాలకు వచ్చే భక్తులకు సౌకర్యాలపై వివిధ సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఏసీ చిట్టెమ్మ, ఏఈఓలు కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, హరి మాధవరెడ్డి, ప్రసాద్, ధనంజయ, సూపర్డెంట్లు, వివిధ దేవాలయల ఈవోలు, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం



నెల్లూరు : చేనేత సహకార సంఘాలను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, దీని వలన చేనేత వ్యవస్థ నిర్వీర్యం అవుతున్నాయని ప్రభుత్వం వెంటనే చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు లేదా పాలక మండలి నియమించాలి అని దేవాంగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బీరక సురేంద్ర డిమాండ్ చేశారు. ఏ మేరకు నెల్లూరు గ్రామీణ నియోజకవర్గం నారాయణరెడ్డి పేట లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడరు. జగన్ ప్రభుత్వంలో నేతన్న నేస్తం ద్వారా మగ్గం ఉన్న వారికి ఏడాదికి 24000 ఇచ్చి ఆదుకొన్నారు కానీ ఆ పథకాన్ని కూడా కూటమి ప్రభుత్వం అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాము. 200 యూనిట్లు విద్యుత్ GO కి పరిమితం చేయకుండా వెంటనే అమలు చేయాలి అఫ్కో చైర్మన్ ని నామినేట్ చేసి ఇంతవరకు GO ఇవ్వకపోవడం దారుణమన్నారు. చేనేత వర్గం పై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి తార్కాణం. ప్రభుత్వం తలుచుకొంటే GO ఇవ్వలేదా అని అడుగుతున్నాము . చేనేత వర్గం మద్దతుతో గెలిచిన లోకేష్ దీని పై వెంటనే స్పందించాలి . ఎన్నికల్లో GST గురించి హామీ ఇచ్చిన లోకేష్ ఇప్పటి వరకు దాని గురించి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. అభివృద్ధి తో పాటు ఆకలి చావులు లేకుండా చూడవలసిన భాద్యత ప్రభుత్వానిదే కానీ అభివృద్ధి అని కొంగ జపం చేస్తున్నా ప్రభుత్వం పేదల సంక్షేమం పట్టించుకోకపోవడంతో ప్రజల్లో కూటమి ప్రభుత్వం పై ఆశలు సన్నగిల్లుతున్నాయి అన్నారు . ఈ కార్యక్రమంలో చేనేత సొసైటీ మాజీ ఇంచార్జీ శీతా సుధాకర్, మాస్టర్ వివర్ పడవల వెంకట శేషయ్య, చేనేత నాయకులు మధిర దయాకర్ పాల్గొన్నారు.




## కొల్లేరు కాలుష్య నివారణ చర్యలపై
# నివేదిక ఇవ్వండి

ఏలూరు : పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలోని ఉప్పుటేరులో కలిసే ఇరిగేషన్ డ్రైన్లు, డ్రైన్ల ద్వారా కొల్లేరులోకి వచ్చే కాలుష్యాన్ని నివారించేందుకు తీసుకుంటున్న చర్యలు, డ్రెయిన్ల డీసిల్టింగ్ పనులపై నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఎస్ఈ నాగార్జునరావును కేంద్ర సాధికార కమిటీ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ గోయల్ ఆదేశించారు. కొల్లేరుపై సుప్రీం కోర్టు నియమించిన కేంద్ర సాధికార కమిటీ బృందం రెండు రోజుల పాటు ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలకు విస్తరించిన కొల్లేరు సరస్సు సమస్యలపై అధ్యయనం చేసింది. ఏలూరు కలెక్టరేట్లోని గోదావరి సమావేశ మందిరంలో బుధవారం జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో కొల్లేరు ప్రాంతంలో పర్యావరణం, కాలుష్యం, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, రహదారులు,భవనాలు, ఏలూరు నగరపాలక సంస్థ, ఆర్ డబ్ల్యూఎస్, తదితర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా.. చంద్రశేఖర్ గోయెల్ మాట్లాడుతూ కొల్లేరు 5వ కాంటూర్ పరిధిలో 47 నాన్-నోటిఫైడ్ డ్రైన్లు, కొల్లేరు 5వ కాంటూర్ అవతల 67 నోటిఫైడ్ డ్రైన్లు ఉన్నాయన్నారు. ఇవి అన్ని ఉప్పుటేరులో కలుస్తాయన్నారు. కొల్లేరు వన్యప్రాణి అభయారణ్యంగా ప్రకటించాక ముందు కొల్లేరు గ్రామాలలోని అంతర్గత రోడ్లు, గ్రామాలను కలిపే లింక్ రోడ్లు, ప్రస్తుతం వాటి నిర్వహణ, కొత్తగా నిర్మించిన, నిర్మించే రోడ్లపై ,కొల్లేరు అభయారణ్య పరిధిలో రోడ్ల నిర్మాణం, రోడ్ల నిర్వహణలపై ఉన్న సమస్యలపై నివేదిక అందించాలని పంచాయతీ రాజ్ ఎస్ఈ రమణమూర్తిని కమిటీ సభ్యులు ఆదేశించారు. అనంతరం ఏలూరు నగరం పారిశుధ్య వ్యర్థాలు, వ్యర్థాల శుద్ధీకరణ సామర్థ్యం, కొల్లేరులో కలిసే ఏలూరు పారిశుధ్య వ్యర్థాల వివరాలపై నివేదిక సమర్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్‌ను కమిటీ సభ్యులు ఆదేశించారు. ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ భానుప్రతాప్ మాట్లాడుతూ.. ఏలూరు నగరంలో 32 ఎంఎల్‌డీ వ్యర్థాలు విడుదల అవుతాయని, వీటిలో పారిశుధ్య వ్యర్థాలు 7 ఎంఎల్‌డీ ఉంటాయన్నారు. 5 ఎంఎల్‌డీ వ్యర్థాలను శుద్ధి చేసే ప్లాంట్ ఏలూరులో ఉన్నదన్నారు. మరో 50 ఎంఎల్‌డీ వ్యర్థాలు శుద్ధీకరణ ప్లాంట్‌ను ఏర్పాటుచేస్తున్నామన్నారు. మిగిలిన వ్యర్థాలు తమ్మిలేరు ద్వారా కొల్లేరులో కలుస్తున్నాయని కమిటీ సభ్యులకు తెలియజేశారు. కొల్లేరు పరిధిలో పర్యావరణం, కాలుష్య పరిస్థితులు, చేపల పెంపకానికి వినియోగించే నీరు, తాగునీటి కాలుష్యం, పరిశ్రమల ద్వారా కొల్లేరులోకి వెళ్లే వ్యర్థాల కారణంగా కలిగే కాలుష్యం, తదితర వివరాలపై సవివరమైన నివేదిక సమర్పించాలని కాలుష్య నియంత్రణ మండలి ఈఈ వెంకటేశ్వరరావును కమిటీ సభ్యులు ఆదేశించారు. కొల్లేరులో తాగునీరు, భూగర్భ జలాలు, డ్రైన్లలో కాలుష్యాలను ఎప్పటికప్పుడు పరిశీలించడం జరుగుతుందని కాలుష్య నియంత్రణ మండలి ఈఈ వెంకటేశ్వరరావు కమిటీకి తెలియజేశారు. కొల్లేరులో ఎన్ని రకాల చేపల పెంపకం జరుగుతుంది, కాలుష్య నీటిలో ఉత్పత్తి అయ్యే చేపల వినియోగం కారణంగా అనారోగ్య సమస్యలు, చేపల పెంపకానికి వినియోగించే రసాయనిక ఎరువులు, పురుగుమందుల వివరాలు, వాటి కారణంగా కొల్లేరులో కలిగే కాలుష్యం, తదితర విషయాలపై నివేదిక సమర్పించాలని మత్స్య శాఖాధికారులను కమిటీ సభ్యులు ఆదేశించారు. మత్యశాఖ కమిషనర్ రమాశంకర్ నాయక్ మాట్లాడుతూ.. బుడమేరు ద్వారా విజయవాడ నగరంలోని వ్యర్థాలు కొల్లేరులో కలుస్తున్నాయని వివరించారు. తాము కోరిన సమాచారాన్ని ఆయా శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ ద్వారా త్వరితగతిన పంపాలని కమిటీ సభ్యులు ఆదేశించారు.



# తెనాలిలో జంట హత్యల మిస్టరీని ఛేదించిన పోలీసులు..!

**టీపీఎన్, తెనాలి :**

గుంటూరు జిల్లాలో సంచలనం రేపిన జంట హత్యల కేసును పోలీసులు ఎట్టకేలకు చేధించారు. తెనాలిలో నాలుగు రోజుల క్రితం ఒకే ఇంట్లో ఉన్న ఇద్దరు మహిళల హత్య తీవ్ర కలకలం రేపింది. పరిమి రోడ్డులో ఒంటరిగా ఉంటున్న వృద్ధ మహిళలు రాజేశ్వరి, అంజమ్మలను అత్యంత దారుణంగా హత్య చేశారు. కేసులో కీలక సూత్రధారి మారిసి పేటకు చెందిన ఇన్సూరెన్స్ ఏజెంట్ పెరవలి కుసుమ కుమారిగా పోలీసులు నిర్ధారించారు. హత్యకు పాల్పడిన పెరవలి కుసుమ కుమారి, ఇల్ల గోపి, మరో మైనర్ బాలుడిని త్రీ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఆటో డ్రైవర్ గోపి, మైనర్ బాలుడుతో కలిసి పక్క ప్రణాళికతోనే కుసుమ ఈ ఘాతుకానికి పాల్పడినట్లు డీఎస్పీ జనార్ధనరావు తెలిపారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో సోమవారం ఉదయం మీడియా సమావేశంలో నిందితుల వివరాలను తెలియజేశారు డీఎస్పీ. రాజేశ్వరి, అంజమ్మల ఒంటిపై ఉన్న బంగారం, నగదు కోసమే నిందితులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు ఆయన తెలిపారు. కీలక సూత్రధారి కుసుమ కు గతంలో ఇదే తరహాలో జరిగిన మరో హత్య కేసుతో సంబంధం ఉన్నట్లు చెప్పారు. జంట హత్యల కేసు విచారిస్తుండగా గతంలో చేసిన మరో హత్య ఉదంతం వెలుగులోకి వచ్చిందన్నారు. కేసును చాకచక్యంగా ఛేదించి నిందితులను అరెస్టు చేసిన త్రీ టౌన్ సీఐ రమేష్ బాబు తో పాటు సిబ్బందిని డి.ఎస్.పి బీ జనార్ధన రావు అభినందించారు. నిందితుల నుంచి రూ.34,500 నగదు, బంగారపు తాడు, ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అయితే ఈకేసును ఛాలెంజ్‌గా తీసుకున్న పోలీసులు సీసీ ఫుటేజ్ సాయంతో నిందితులను పట్టుకున్నారు. తెనాలి శివారు పరిమిడొంక రోడ్డులో రాజేశ్వరి, అంజమ్మలు తమ భర్తలు మరణించాక ఒకరికి ఒకరు తోడుగా ఒకే ఇంట్లో ఉంటున్నారు. ఇద్దరు మహిళల పిల్లలు ఉద్యోగ రీత్యా వేరే ప్రదేశాల్లో ఉంటున్నారు. ఈ క్రమంలో గత గురువారం రాజేశ్వరి కుమార్తె తల్లికి ఫోన్ చేయగా లిఫ్ట్ చేయకపోవడంతో బంధువులకు సమాచారం అందించారు. వాళ్లు వెళ్లి చూడగా ఇద్దరూ కూడా విగతజీవులుగా పడి ఉన్నారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా.. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ముగ్గురు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నిందితులను విచారించగా బంగారం కోసం ఇద్దరు వృద్ధురాళ్లను హత్య చేసినట్లు అంగీకరించారు.




# యోగాడేని విజయవంతం చేసినందుకు కడప జిల్లా కలెక్టర్‌కు అవార్డు..!

**టీపీఎన్, కడప :**

యోగాడే విజయవంతం చేసిన సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడి చేతుల మీదుగా కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ అవార్డులు అందుకున్నారు. పొలిటికల్ గవర్నెన్స్‌తోనే రాష్ట్రంలో నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇందుకోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా సోమవారం అమరావతి సచివాలయం సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'సుపరిపాలన తొలిఅడుగు' కార్యక్రమంలో అంతర్జాతీయ యోగా డేను విజయవంతం చేసిన సందర్భంగా వైయస్సార్ కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరిని సీఎం చంద్రబాబునాయుడు అభినందించారు.

# మాజీ సీఎం జగన్ డ్రైవర్ విషయంలో విస్తుపోయే వాస్తవాలు..!

**టీపీఎన్, పల్నాడు :**



పల్నాడు జిల్లా రెంటపాళ్ల ఘటనతో ఏపీ పోలీసులు అలర్ట్ అయ్యారు. మాజీ సీఎం జగన్ కారు కింద పడి చనిపోయిన సింగయ్య కేసును లోతుగా ఎంక్వైరీ చేస్తున్నారు. ఈక్రమంలో విస్తుపోయే వాస్తవాలను బయటపెట్టారు పోలీసులు. జగన్ కారు డ్రైవర్ రమణారెడ్డిపై కేసు నమోదు కావడంతో ఎంక్వైరీ చేశారు. ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ రమణారెడ్డి జగన్ దగ్గర 14ఏళ్లుగా డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు వెల్లడించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంపీగా గెలిచిన నాటి నుండి ఇప్పటి వరకు డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఏఆర్ కానిస్టేబుల్ ఎవరైనా డ్రైవర్ గా ఒక రాజకీయ నాయకుడు దగ్గర మూడేళ్ళకు మించి మరి అయితే మరో రెండు ఏళ్లు మాత్రమే విధులు నిర్వర్తించాలి. ఎవర్నీ అంతగా నమ్మని జగన్ ..రమణారెడ్డిని మాత్రం 14ఏళ్లుగా డ్రైవర్‌గా విధుల్లో ఉంచుకున్నారు. ఏఆర్ కానిస్టేబుల్ రమణారెడ్డికి జీతం ప్రభుత్వమే చెల్లిస్తోంది. సేవలు మాత్రం జగన్మోహన్ రెడ్డికి చేస్తున్నాడు. 14 సంవత్సరాలుగా జగన్మోహన్ రెడ్డి దగ్గర డ్రైవర్ గా పని చేస్తున్నా రమణారెడ్డిని పోలీస్ డిపార్ట్మెంట్ ఎందుకు వెనక్కి పిలవకపోవడం ఇప్పుడు ప్రశ్నార్ధకంగా మారింది. ఏపీ పోలీసుల నిర్లక్ష్యం బయటపడింది. రెంటపాళ్లలో సింగయ్య మృతితో రమణారెడ్డిపై కేసు నమోదు చేశారు పోలీసులు. దీంతో ఈ విషయంలో పోలీసులు కళ్ళుతెరిచారు. అంతేకాదు జగన్ సీఎంగా ఉన్నపుడు ఎన్నో అక్రమాలకు పాల్పడినట్టు ల్యాండ్ సెటిల్మెంట్ చేసినట్టు డ్రైవర్ రమణారెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి.




# కన్నింగ్ ఐడియా..

## పెళ్లి పేరుతో 12మందిని మోసం చేసిన యువతి..!

**టీపీఎన్, అంబేద్కర్ కోనసీమ జిల్లా :**

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఓ నిత్య పెళ్లి కూతురి వ్యవహారం వెలుగులోకి వచ్చింది. తన తల్లి సాయంతో ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 12 మందిని పెళ్లి పేరుతో మోసం చేసింది ఆయువతి. విడాకులు తీసుకున్న వారిని టార్గెట్ చేసి తల్లీకూతుర్లు వలవేశారు. ఇదేంటని ప్రశ్నించిన వారిపైనే కేసులు పెట్టి వేధించారు. లక్షల్లో డబ్బులు గుంజారు. ఈవ్యవహారంపై ఎంక్వైరీ చేసిన పోలీసులు సైతం విస్తుపోయారు. యువతికి స్వయాన తల్లే సహకరించడం, ఆమె కన్నింగ్ ఐడియాను తెలుసుకొని ముక్కున వేలుసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. కోనసీమ జిల్లా రామచంద్రాపురం గ్రామానికి చెందిన బేతి వీర దుర్గా నీలిమ, ఆమె తల్లి వరలక్ష్మి డబ్బు సంపాదించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. మగాళ్లను వలలో వేసుకొని భారీ ఎత్తున మోసం చేశారు. ఈక్రమంలో బాగా డబ్బుండి.. డైవర్స్ తీసుకున్న పురుషులను టార్గెట్ చేశారు. విడాకులతో డిప్రెషన్‌లో ఉన్న పురుషులను స్నేహం పేరుతో నీలిమ వలవేసింది. కొంతకాలం తర్వాత ఆస్నేహాన్ని పెళ్లి వరకూ తీసుకెళ్లడం.. మాయ మాటలతో పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తోంది. తర్వాత వారిని దూరం పెడుతోంది. ఇదేంటని బాధితులు నిలదీస్తే ..వారిపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందిపెడుతోంది. ఇదే పనిగా నీలిమ, ఆమె తల్లి రెచ్చిపోయారు. ఈవ్యవహారానికి రామకృష్ణ, కల్యాణ్ అనే వ్యక్తుల సహకారం తీసుకున్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన 12 మంది నీలిమ, వరలక్ష్మి చేతిలో మోసపోయారు. వారినుంచి లక్షల్లో డబ్బులు కాజేశారు. చివరకూ నీలిమ చేతిలో మోసపోయిన నరసాపురం, పాలకొల్లు, కొవ్వూరు చెందిన ముగ్గురు బాధితులు కోనసీమ జిల్లా ఎస్పీ కృష్ణారావుకు ఫిర్యాదు చేశారు. తల్లి కూతుర్ల మోసాన్ని ఎస్పీకి వివరించారు. ఆ ఇద్దరు కాజేసిన డబ్బులను తిరిగి తమకు ఇప్పించాలని ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో నీలిమ, వరలక్ష్మిలపై పోలీస్ కేసు నమోదు చేసిన పోలీసులు ఎంక్వైరీ చేస్తున్నారు. పరారీలో ఉన్న తల్లీకూతుర్ల కోసం గాలిస్తున్నారు.



# కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలి : పీడీఎస్‌యూ

**టీపీఎన్, రామచంద్రాపురం :**

రాష్ట్రంలోని విద్యా రంగం తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో, కార్పొరేట్ మరియు ప్రైవేటు విద్యాసంస్థల్లో అమానుషమైన ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ హాస్టల్స్ లో మౌలిక వసతుల కొరతను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యు) రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ అధికారి అఖిల ప్రియకి ఒక విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పీడీఎస్‌యూ రాష్ట సహాయ కార్యదర్శి బి.సిద్ధూ మాట్లాడుతూ.. "నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైనా, పాత, కొత్త ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సుమారు 8,000 కోట్ల రూపాయల మేర పెండింగ్ లో ఉండటం, స్కాలర్‌షిప్‌లు జాప్యం కావడం వల్ల లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఆర్థిక, మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. ప్రభుత్వ హాస్టల్స్‌లో తాగునీరు, విద్యుత్, ఆహారం వంటి కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల విద్యార్థుల స్థితిగతులు మరింత దయనీయంగా మారాయి. 2024 అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను విస్మరించి, విద్యారంగాన్ని పూర్తిగా ప్రైవేటు రంగానికి వదిలేస్తోంది. ప్రభుత్వ విద్యాసంస్థలు మూతపడుతుండగా, కార్పొరేట్ పాఠశాలలు లాభాల కోసం విద్యను విక్రయించడాన్ని నిర్బంధించకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం. విద్యాహక్కు చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కూటమి ప్రభుత్వం విద్యను వాణిజ్యంగా మార్చే కుట్రలకు పాల్పడుతోంది. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్ పటిష్ఠంగా కొనసాగాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం." పి.డి.ఎస్.యు నేతలు ప్రభుత్వానికి హెచ్చరిక ఇస్తూ, విద్యార్థుల సమస్యలను విస్మరిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు కె. నవీన్, సురేష్, ఎస్. సందీప్, కళ్యాణ్, పీవైఎల్ నాయకులు భీమ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి : కడప మేయర్

**టీపీఎన్, కడప:**

సచివాలయ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కడప నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట గ్రామ, వార్డు, సచివాలయాల ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళనలకు నగర మేయర్ కె. సురేష్ బాబు సంఘీభావం ప్రకటించి వారితో పాటే నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా తమ సమస్యలను పరిష్కరించాలని మేయర్ సురేస్ ను కోరారు. 'జివో. నెం. 5'ను సవరించాలని, ప్రమోసన్లు ఫస్ట్, ట్రాన్స్ఫర్లు నెక్స్ట్, మాకు రావలసిన ఆరియర్స్ సంగతి ఏంటి, క్యాడర్ తక్కువ కొరడాలు ఎక్కువ, సొంత మండలాల్లో అవకాశాలు కల్పించాలి" అనే నినాదాలతో కూడిన ప్లకార్డ్స్ ప్రదర్శించారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా మేయర్ డిమాండ్ చేశారు. వారి ఆందోళనకు మద్దగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను ప్రొఫెషన్ డిక్లేర్ అయిన ఐదేళ్ల వరకు బదిలీ చేయకూడదన్న నిబంధనలను పక్కనపెట్టి కూటమి ప్రభుత్వం బదిలీ చేయడం దారుణమని మేయర్ సురేశ్ బాబు అన్నారు. అంతే కాకుండా ప్రభుత్వానికి లేఖ కూడా రాస్తామన్నారు.



# యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి!

- **యువత పోరులో వైసీపీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్‌రెడ్డి డిమాండ్**
- **ర్యాలీకి పెద్ద ఎత్తున తరలివచ్చిన యువత**

**టీపీఎన్, కడప :**

ఎన్నికల ముందు యువతకు టిడిపి ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథరెడ్డి డిమాండ్ చేశారు. వైసీపీ యువజన విభాగం పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త యువత పోరులో భాగంగా ఆయన ఈరోజు వైసీపీ కార్యాలయం వద్ద ర్యాలీని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో ఇంటికో ఉద్యోగం లేదా ఉద్యోగం వచ్చే వరకు నెలకు 3వేలు చొప్పున నిరు ద్యోగ భృతి ఇస్తామని టీడీపీ అధ్యక్షులు చంద్రబాబు హామీనిచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత చేయడానికి పని కల్పించకపోగా నిరుద్యోగ భృతి కూడా ఇవ్వకుండా మోసం చేశారని అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లోనూ మళ్లి అదే హామీని ఇచ్చి సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా 20లక్షల ఉద్యోగాలు వచ్చే వరకు నిరుద్యోగ భృతికింద నెలకు రూ.3వేలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారని అన్నారు. యేటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి 20లక్షల ఉద్యోగాలు ఇస్తామని యువతను మోసగించారని అన్నారు. నిరుద్యోగ భృతి కింద 2లక్షల మందికి రూ.7.200 కోట్లు ప్రభుత్వం బకాయి పడిందన్నారు. ఆరు త్రైమాసికాలకు రూ.4,200 కోట్లు ఫీజు రీఎం జర మెంట్ కింద విద్యార్థులకు ఇవ్వాల్సి ఉందన్నారు. వసతి దీవెన కింద రూ.2,200 కోట్లు ఇవ్వాల్సి ఉందన్నారు. అంబేద్కర్ విదేశీ విద్య సథకం కింద ఏ ఒక్కరికీ సాయం అందించ లేదన్నారు. వాలంటీర్ల వ్యవస్థను రద్దు చేసి 2.60లక్షల మందిని వాలంటీర్ల ఉద్యోగాల నుంచి తొలగించారని అన్నారు. తక్షణం యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా ఈ ర్యాలీ వైసీపీ కార్యాలయం నుంది కోటిరెడ్డిసర్కిల్, యర్రముక్కపల్లి సర్కిల్ మీదుగా కలెక్టరేట్ కు చేరుకుంది. ఈ ర్యాలీలో వందలాదిగా విద్యార్థులు పాల్గొని కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు దేవిరెడ్డి ఆదిత్య, గుంటి నాగేంద్ర, సందీప్ రెడ్డి, షఫీ, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.



# ఆటోనగర్ అభివృద్ధికి కృషిచేస్తా : ఉప్పులూరి

**టీపీఎన్, ఏలూరు :**

ఆటోనగర్ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానని సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ తెలిపారు. స్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఏలూరు ఏరియా మహాసభలలో 2వసారి ఏరియా కార్యదర్శిగా ఎన్నికైన ఉప్పులూరి హేమ శంకర్‌ను ది ఏలూరు టౌన్ ఆటోమొబైల్ మెకానిక్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలను సోమవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్నో ఏళ్లుగా ఆటోనగర్ లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై పోరాటాలను నిర్వహించిందన్నారు. ఆటో నగర్ అభివృద్ధిదె లక్ష్యంగాపనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు టౌన్ ఆటోమొబైల్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు అరుణతార నాగేశ్వరరావు, కార్యదర్శి అడపా సత్యనారాయణ, గౌరవాధ్యక్షులు మహమ్మద్ సులేమాన్, ఉపాధ్యక్షులు కర్రి ఈశ్వరరావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖకు నూతన సాంకేతిక పరికరం

**టీపీఎన్, ఏలూరు :**



జిల్లా పోలీస్ శాఖకు నూతన సాంకేతిక పరికరం – DJI AIR 3S డ్రోన్ డాక్టర్ కె.కె. ఆర్ గౌతమ్ స్కూల్స్ జనరల్ మేనేజర్ జాస్తి వెంకటేశ్వరరావు సోమవారం ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ కి అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "డ్రోన్ వంటి ఆధునిక పరికరాలు పోలీస్ శాఖకు నూతన శక్తిని అందిస్తాయన్నారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో, ట్రాఫిక్ మానిటరింగ్, విపత్తు నిర్వహణ, నిఘా చర్యల్లో డ్రోన్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జిల్లా పోలీస్ శాఖకు సహకారం అందించిన గౌతమ్ స్కూల్స్ యాజమన్యని అభినందించినారు. ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందుండే పోలీస్ శాఖ కు, సమాజం నుంచి ఇలాంటి సహకారం మరింత బలాన్ని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు డిఎస్పీ కె వి వి ఎన్ వి ప్రసాద్, గౌతమ్ స్కూల్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఇంగ్లీష్ ఛానల్ ఈదిన తెలుగు స్విమ్మర్‌కు అభినందనలు!

**టీపీఎన్, ఏలూరు :**

ఇంగ్లండ్ నుండి ఫ్రాన్స్ వరకు 34 కిమీ దూరాన్ని జూన్ 16 నుండి అట్లాంటిక్ మహా సముద్రంలో రిలే స్విమ్మింగ్ విజయవంతంగా ముగించిన ప్రైడ్ ఆఫ్ ఇండియా ఏటీమ్ సభ్యుడు ఏలూరుకు చెందిన బలగ గణేష్‌ను జిల్లా కలెక్టర్ కె వెట్రిసెల్వి సోమవారం అభినందించారు. ఈ పోటీలో ఆంధ్ర రాష్ట్రంలో మొట్ట మొదటి పారా స్విమ్మర్ గా నిలిచి గణేష్ పతకం పొందారు. బలగ గణేష్ ఏప్రిల్ 18 న శ్రీలంక నుండి ఇండియా వరకు 28 కి.మీ దూరం ను పాక్ జలసంధి ను 10:30 నిమషాలు వ్యవధిలో పూర్తి చేసిన పారా స్విమ్మర్‌గా తెలుగు రాష్ట్రాల్లో రికార్డు నెలకోల్పడం అభినందనీయమన్నారు. బలగ గణేష్ ను అభినందించిన వారిలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, డిఎస్డివో బి.శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

# పోడు భూములకి పట్టాలు ఇవ్వాలని కోరుతూ నిరసన!

**టీపీఎన్, పార్వతీపురం మన్యం జిల్లా :**

గిరిజనులు ఎన్నో యేళ్ళుగా సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ గిరిజన సంఘాల ఆద్వర్యంలో కొమరాడ తాహసిల్దార్ కార్యాలయం వద్ద దర్నా చేపట్టారు. 2006 అడవి హక్కుల చట్ట ప్రకారం గిరిజనుక సాగులో ఉన్న భూములలో 10 ఎకరాల వరకు పట్టాలు ఇవ్వవలసి ఉండగా ఆ దిశగా పట్టాలు ఇవ్వకుండా అధికారులు దాటవేస్తున్నారని, గిరిజనులు పది ఎకరాలు సాగు చేస్తే 8 ఎకరాలకు, 8 ఎకరాలు పోడు భూమి సాగుచేత్తే ఆరు ఎకరాలకు, ఆరు ఎకరాలు సాగు చేస్తే మూడెకరాలకు, మూడు ఎకరాల సాగు చేస్తే రెండు ఎకరాలకు, రెండు ఎకరాలు సాగు చేస్తే ఎకరాకి భూమికి పట్టాలు ఇస్తూ అధికారులు చేతులు దులుపుకుంటూ చాలా అన్యాయంగా వ్యవహారిస్తున్నారని అలాగే అటవీ శాఖ అధికారులు కూడా గిరిజనులు పట్ల వివక్ష చూపుతున్నారని, గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకి అధికారులు పట్టాలు ఇచ్చిన ఆ పట్టాల పైన అటవీ శాఖ అధికారులు సంతకాలు చెయ్యడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ గిరిజనులు కొమరాడ తాహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఇప్పటికైనా గిరిజనులు సాగు చేస్తున్న భూములకు 10 ఎకరాల వరకు పట్టాలు ఇవ్వాలని అలాగే అన్నదాత సుఖీభవ కింద డబ్బులు కూడా ఇవ్వాలని అలాగే డి పట్టా భూములు గిరిజనులు దళితులు సాగు చేస్తున్న వాటిని పరిష్కారం చేసి, గతంలో పట్టాలిచ్చిన వాటిలో అతి తక్కువ భూమి నమోదయిందని అవి కూడా సరిచేసి గిరిజనులు సాగు చేసిన మొత్తం భూమికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. అనంతరం తాహాసిల్దారుకు వినతి పత్రం అందజేసిన గిరిజన సంఘ నాయుకులు





# విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ

**టీపీఎన్, ఏలూరు :**

ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్ చదువుతున్న 13 మంది విభిన్న ప్రతిభావంతులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సోమవారం ల్యాప్ టాప్‌లను పంపిణీ చేశారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆద్వర్యంలో రూ. 4.68 లక్షల విలువైన ల్యాప్ టాప్ లను జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డితో కలిసి కలెక్టర్ వెట్రి సెల్వి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ చదువులో రాణిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. రెగ్యులర్ అర్హత కలిగిన విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా ల్యాప్ టాప్‌లు అందించి వారి విద్యకు దోహదపడుతుందన్నారు. దృష్టి లోపం, బధిరులు, చలన వైకల్యముకల విద్యార్థినీ, విద్యార్థులకు వీటిని అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, విభిన్న ప్రతిబావంతుల శాఖ సహాయ సంచాలకులు బి. రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## భారత పేదరిక లెక్కల నివేదికలపై
# విమర్శలు..!

భారతదేశం జపాన్, జర్మనీ వంటి దేశాలతో ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారేందుకు పోటీపడుతున్నప్పటికీ, ప్రపంచంలోనే అత్యధిక పేదుల సంఖ్య కలిగి ఉన్న దేశంగా అదే దేశం నిలుస్తోంది. ప్రపంచ బ్యాంకు ఇటీవల విడుదల చేసిన పేదరిక అంచనాలు ఈ సంఖ్యల్లో భారీ మార్పు చేసి, గణాంకాల ఖచ్చితతపై, దాని ప్రభావాలపై చర్చలకు దారి తీస్తున్నాయి.2024 నివేదికలో, ప్రపంచ బ్యాంకు అత్యంత పేదరిక రేఖ ($2.15 రోజుకి – 2017 కొనుగోలు శక్తి సమానత్వం ప్రకారం) కింద భారతదేశంలో 129 మిలియన్ల మంది ఉన్నారని అంచనా వేసింది. అయితే 2025 అప్డేట్లో ఈ సంఖ్యను గణనీయంగా తగ్గించి 75.2 మిలియన్లు చేసింది — ఇది $3/రోజు (2021 PPP) అనే మరింత ఉన్నత స్థాయి పేదరిక రేఖను ఆధారంగా చేసుకుంది. ఒక్క సంవత్సరంలోనే 54 మిలియన్ల మందికి పైగా పేదలు తగ్గినట్లు చూపించడంపై గణాంక పద్ధతులపై అనుమానాలు తలెత్తుతున్నాయి.ఈ భారీ మార్పుకు ప్రధాన కారణం — 2022–2023లో భారత్ నిర్వహించిన వినియోగ సర్వేను ప్రపంచ బ్యాంకు గుర్తించడమే. ఇది 2016–2017లో తీసుకున్న పాత సర్వేకన్నా మెరుగైనదిగా భావించబడింది. ఈ కొత్త సర్వేలో MMRP (మోడిఫైడ్ మిక్స్డ్ రీకాల్ పీరియడ్) అనే పద్ధతిని ఉపయోగించగా, పాత URP (యూనిఫాం రీకాల్ పీరియడ్) పద్ధతితో పోలిస్తే పేదరికాన్ని తక్కువగా చూపిస్తుంది.భారత ప్రభుత్వం ఈ తగ్గుదలను విజయంగా ప్రస్తావించినప్పటికీ, ప్రపంచ బ్యాంకు మాత్రం హెచ్చరిస్తోంది — $2.15 లేదా $3 రోజుకి వంటి పేదరిక ప్రమాణాలు భారత్ లాంటి మధ్య ఆదాయ దేశాలకు తగవు. అటువంటి దేశాల కోసం $6.85/రోజు (2017 PPP) అనే ఆధునిక పేదరిక రేఖను సూచిస్తోంది, ఇది విద్యుత్, వైద్యం, డిజిటల్ యాక్సెస్ వంటి ఆధునిక అవసరాలను పరిగణనలోకి తీసుకుంటుంది.ఈ ప్రామాణికం ప్రకారం, 2022 నాటికి భారతదేశ జనాభాలో 1.17 బిలియన్ మందికి పైగా (సుమారు 82%) ప్రజలు ఇప్పటికీ పేదరికంలో ఉన్నారని అంచనా. ఇది సబ్-సహారన్ ఆఫ్రికాను కూడా అధిగమించిన సంఖ్య.





## భారతీయ విద్యార్థులకు అమెరికానే ఉత్తమ గమ్యమా..?

దశాబ్దాలుగా, ప్రపంచస్థాయి విద్యను కోరుకునే భారతీయ విద్యార్థులకి అమెరికా విశ్వవిద్యాలయాలు బంగారు ప్రమాణంగా ఉన్నాయ. సుందర్ పిచై, రఘురాం రాజన్, ఇందిరా నూయి, అమర్త్యసేన్ వంటి ప్రముఖుల విజయానికి అమెరికాలో పొందిన విద్యా పునాది ఎంతగానో తోడ్పడింది. భారతీయ విద్యార్థులు కేవలం అక్కడ చదువుకోవడమే కాక, పరిశోధన, దానధర్మాల ద్వారా అమెరికన్ విద్యా వ్యవస్థకు విలువనూ చేకూర్చారు.అయితే ఈ దీర్ఘకాల ప్రభావం ఇప్పుడు ఒత్తిడికి లోనవుతోంది. ట్రంప్ పరిపాలన కాలంలో విద్యా సంస్థలపై కఠినంగా వ్యవహరిస్తున్నారు — యాంటీ-సెమిటిజం, "వైట్ వ్యతిరేకవాదం", రాజకీయ చైతన్యం పేరుతో చర్యలు తీసుకుంటున్నారు. హార్వర్డ్, కొలంబియా లాంటి ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు తీవ్ర రాజకీయ విమర్శల మధ్యలో ఉన్నాయి. అంతేకాకుండా, అమెరికా రాయబార కార్యాలయాలు విద్యార్థి వీసా ఇంటర్వ్యూలను నిలిపివేసాయి, సోషల్ మీడియా స్మృతికరణ (social media scrutiny) పేరుతో. భారతీయ విద్యార్థులు తమ గతంలో చేసిన ఆన్లైన్ కార్యకలాపాలను వివరించాల్సిన పరిస్థితి వచ్చింది — ఎవరి భావప్రకటన భవిష్యత్తు అవకాశాలకు ఆటంకం కలిగించగలదో తెలియని గందరగోళం నెలకొంది.భారతీయ కుటుంబాలకి, ఒక పిల్లవాడిని అమెరికాకు పంపడం ఒక కలతో కూడిన దీర్ఘకాల పెట్టుబడి. 2023లో అమెరికాలో 3.3 లక్షల భారతీయ విద్యార్థులు ఉన్నారు — వారు STEM రంగాల్లో కీలక పాత్ర పోషించడమే కాక, అమెరికన్ యూనివర్సిటీలకు ఆర్థికంగా కూడా ఉపకరిస్తున్నారు. కానీ ప్రస్తుతం అమెరికా రాజకీయ సందేశం స్పష్టం: ప్రపంచ ప్రతిభను స్వాగతించడం ఇక నిబంధనలతో పరిమితం.

ఇదంతా ఇప్పటికే ప్రభావం చూపుతోంది. 2025 నాటికి భారతీయ విద్యార్థుల నమోదు 28% తగ్గే అవకాశం ఉంది. ఈ విద్యార్థులు ఇప్పుడు బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా వంటివారి వైపు మొగ్గుచూపుతున్నారు. ఇవి అమెరికా స్థాయి ప్రతిష్ఠ కలిగివుండకపోయినా, తమ విద్యా వ్యవస్థలను రాజకీయంగా చిన్న చూపు చేయడం లేదా విదేశీ విద్యార్థులపై అణచివేతకు పాల్పడడం లేదు.ఈ మార్పు భారతదేశానికి ఒక అవకాశాన్ని తీసుకొస్తోంది. IITలు, IIMలు, అశోకా వంటి ప్రైవేట్ యూనివర్సిటీలు ఇప్పటికే మంచి స్థాయిలో ఎదుగుతున్నాయి. అకడమిక్ స్వేచ్ఛ, పరిశోధన, గ్లోబల్ భాగస్వామ్యాలపై పెట్టుబడి పెడితే, భారతదేశం ఒక కొత్త విద్యా కేంద్రంగా మారే సామర్థ్యం కలిగి ఉంది.ఈ నేపథ్యంలో, రాబోయే సంవత్సరాల్లో అమెరికాలో విద్యాభ్యాసం చేసిన భారతీయుల విజయ గాథలు తగ్గే అవకాశం ఉంది. కానీ భారతదేశం ఈ అవకాశాన్ని పట్టుకుని ముందుకు వెళ్లగలిగితే, తాను మాత్రమే కాదు — అమెరికా మారుతోందని నిరుత్సాహపడుతున్న ప్రపంచ ప్రతిభావంతులకూ ఓ కొత్త ఆశాకిరణంగా మారవచ్చు.

# బోయింగ్ కంటే ఎయిర్బస్ భద్రమా..?



గత వారం అహ్మదాబాద్లో జరిగిన బోయింగ్ 787 డ్రీంలైనర్ ప్రమాదం విమానయాన ప్రపంచాన్ని కలిచివేసింది. ఇది ఎయిర్ ఇండియాకు, బ్రాండ్ పునర్నిర్మాణ ప్రయాణానికి గట్టిపోటు కావడమే కాదు, బోయింగ్కు కూడా నొప్పిని మళ్లీ గుర్తు చేసింది—ప్రస్తుతం berated అయిన 737 మాక్స్ విమానాల ఘోర ప్రమాదాల కారణంగా ఇప్పటికే తీవ్రంగా దెబ్బతిన్న రిప్యూటేషన్కు మరొక దెబ్బ. కానీ దీని అర్థం బోయింగ్ కంటే ఎయిర్బస్ భద్రమా?

ప్రపంచవ్యాప్తంగా, బోయింగ్ మరియు ఎయిర్బస్ విమాన తయారీ రంగాన్ని ఆధిపత్యంగా కలిగి ఉన్న సంస్థలు. 2013 నుంచి 2022 వరకు బోయింగ్కు 60 ప్రమాదాలు, ఎయిర్బస్కు 50 ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. అయితే బోయింగ్కి ఎక్కువ సంఖ్యలో విమానాలు ఉన్నాయి. విమానాల గణాంకాల ఆధారంగా అణిచినప్పటికీ, రెండింటి మరణాల రేటు దాదాపు సమానంగా ఉంది. విమానయాన నిపుణుడు రిచర్డ్ అబౌలాఫియా చెబుతాడు: "గణాంకాల పరంగా చూస్తే, ఈ రెండింటిలో ఏదైనా ఎక్కడం సమానంగా భద్రమైనదే. అసలు సమస్య చాలా అరుదుగా విమానంలోనే ఉంటుంది." అయితే, బోయింగ్కి ఎదురవుతున్న సమస్యలు కేవలం సాంకేతికమే కాదు—నైతికతకు సంబంధించినవి కూడా. ఇండోనేషియా మరియు ఈథియోపియాలో జరిగిన 737 మాక్స్ ప్రమాదాలు—దోషపూరిత సాఫ్ట్వేర్ వల్ల జరిగినవిగా గుర్తించబడ్డాయి—బోయింగ్ సంస్థ లాభాల కోసం భద్రతను విస్మరించిందని ఆరోపణలకు దారితీశాయి. ఎయిర్బస్ కూడా పూర్తిగా దోషరహితం కాదు—2009లో జరిగిన ఎయిర్ ఫ్రాన్స్ A330 క్రాష్, అలాగే $4 బిలియన్ డాలర్ల అవినీతి సెటిల్మెంట్ ఉన్నాయి. ఒక పరిశ్రమ వర్గీయుడి మాటల్లో, "ఎయిర్బస్ పాపాలు బోర్డు గదుల్లో జరుగుతాయి; బోయింగ్ పాపాలు కాక్పిట్లలో."భద్రతకు పక్కన, బోయింగ్ మరియు ఎయిర్బస్ అమెరికా మరియు యూరోప్కు చెందిన జియోపాలిటికల్ ప్రత్యర్థులు. వీటి మధ్య వాణిజ్య వివాదాలు, లాబీయింగ్ పోరాటాలు జరిగితే ఆశ్చర్యం లేదు. బోయింగ్ గత దశాబ్దంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ—737 మాక్స్ సంక్షోభం, ఇతర ఘటనలు—2023లో సంస్థ రికార్డు బలంగా ఉంది: 3.1 కోట్ల విమానాల నుంచి కేవలం 11 ప్రమాదాలు మాత్రమే, అవి కూడా ప్రాణహానికాలేనివి. సామాన్యంగా విమానయానం చాలా భద్రమైనదే: 2023లో ప్రతి 53 లక్షల విమానాలకి ఒక్కదానికే ప్రధాన ప్రమాదం జరిగింది. మిగతా చాలా ప్రమాదాలు పైలట్ తప్పిదాల వల్ల జరుగుతాయి, విమాన రూపకల్పన వల్ల కాదు. బోయింగ్ డ్రీంలైనర్, ఎయిర్బస్ A320 లాంటి ఆధునిక విమానాలు అనేక భద్రతా వ్యవస్థలతో రూపొందించబడ్డాయి.





# రహస్య ప్రదేశంలో ఇరాన్ సుప్రీం లీడర్!

- ఎవరూ కనిపెట్టలేరా?
- ఎలక్ట్రానిక్ పరికరాలకు దూరంగా ఖమేనీ
- ఖమేనీని ఏం చేయమంటున్న అమెరికా
- సుప్రీం లీడర్ ను తప్పిస్తామన్న ఇజ్రాయెల్

**టీపీఎన్ ప్రతినిధి :**
ఇజ్రాయెల్ ఇరాన్ పై దాడి చేసి 11 రోజులు అయ్యింది. అమెరికా కూడా ఇరాన్ పై దాడులు చేస్తోంది. ఇంతలో ఇరాన్ సుప్రీం నాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీ హత్య భయం వెంటాడుతోంది. దీంతో ఆయన్ను ఒక రహస్య ప్రదేశంలో ఉంచినట్లు సమాచారం. అత్యంత కట్టుదిట్టమైన భద్రత కల్పించినట్లు తెలుస్తోంది. అమెరికా మాత్రం ఖమేనీని ఏం చేయమని.. ఆయన ఎక్కడ దాక్కున్నాడో తెలియదని క్లారిటీ ఇచ్చింది. మరోవైపు ఇజ్రాయెల్ మాత్రం ఖమేనీ ఎక్కడ ఉన్నారనే విషయంపై తమ దగ్గర పక్కా ఆధారాలు ఉన్నాయని చెబుతోంది.

**ఖమేనీ ప్రాణ భయంతో..**
ఇరాన్‌లో అమెరికా మద్దతుతో అధికార మార్పు ముప్పు మధ్య అయతుల్లా అలీ ఖమేనీని ఇప్పుడు అత్యంత సురక్షితమైన ప్రదేశానికి తరలించారు. గతంలో ఎవరికీ తెలియని ఒక రహస్య ఉన్నత విభాగం ఖమేనీని కొత్త ప్రదేశంలో కాపాడుతోంది. ఇరాన్ లోపల నుంచి అతని ప్రాణాలకు పెరుగుతున్న బెదిరింపుల మధ్య, అతని భద్రతను కట్టుదిట్టం చేశామని అంగరక్షకులు అతన్ని అన్ని విధాలుగా రక్షిస్తున్నారని ఇరాన్ అధికారులు చెబుతున్నారు. ఖమేనీని రక్షించే ఉన్నత విభాగం ఇరాన్ పవర్ ఫుల్ దళం ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఉన్నతాధికారులకు కూడా తెలియకుండా దాచేశారు.
86 ఏళ్ల ఖమేనీ 1989 నుండి ఇరాన్‌ను పాలిస్తున్నారు. 24 గంటలూ గట్టి భద్రతలో ఉంటారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిలో, ఇరాన్‌లోని అనేక అణు విద్యుత్ కేంద్రాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దాని అగ్రశ్రేణి సైనిక కమాండర్లు, అణు శాస్త్రవేత్తలు చాలా మంది మరణించారు. ఇజ్రాయెల్‌తో పాటు, అమెరికా కూడా ఈనెల 21 నుంచి ఇరాన్‌పై దాడులను ప్రారంభించింది.

**బంకర్‌లో నివసిస్తున్న ఖమేనీ**
ఇరాన్‌ఇజ్రాయెల్ యుద్ధంలో అమెరికా పాల్గొనే వరకు సుప్రీం లీడర్ బంకర్‌లో లేడు. ఎప్పుడైతే అమెరికా యుద్ధంలో ఎంట్రీ ఇచ్చిందో అప్పుడే ఆయన అండర్ గ్రౌండ్ కు వెళ్లిపోయారు.
ఖమేనీ హత్య జరుగుతుందనే భయాలు నిరంతరం ఉన్నాయి. దీని కారణంగా ఖమేనీ తన విశ్వసనీయ సహాయకులతో సంబంధాన్ని తగ్గించుకున్నాడు. ఎవరూ ఖమేనీని ట్రాక్ చేయలేని విధంగా చర్య తీసుకున్నట్లు తెలిపాయి.

**ఇరాన్‌లో పాలన మార్పుకు డిమాండ్**
ఇరాన్‌లో పాలన మార్పును ఇజ్రాయెల్ డిమాండ్ చేస్తోంది. ఖమేనీ బతికి ఉన్నంత కాలం అది సాధ్యం కాదు. హిజ్బుల్లా, ఇతర సమూహాలపై దాడులు చేసిన ఇజ్రాయెల్ కీలక నేతలను చంపేసింది. ఇప్పుడు నడిపించే నాయకుడు లేమీతో కొన్ని గ్రూపులు ఇబ్బందులు పడుతున్నాయి. 2024లో, ఇజ్రాయెల్ పేజర్ , వాకీటాకీ పేలుళ్లతో అనేక మంది హిజ్బుల్లా యోధులను చంపింది. అందువల్ల, ఖమేనీ హత్య భయంతో అతను చాలా గట్టి భద్రతలో రహస్యంగా నివసిస్తున్నాడు.

**ఖమేనీ తొలగిస్తేనే..**
ఇజ్రాయెల్ తనను హత్య చేయవచ్చని ఖమేనీ చాలా కాలంగా చెబుతున్నారు. గత వారం లక్ష్యంగా చేసుకున్న దాడుల్లో కనీసం 11 మంది సీనియర్ సైనిక అధికారులు, 14 మంది అణు శాస్త్రవేత్తలు మరణించడం ముప్పును మరింత పెంచింది. ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు మాత్రం ఖమేనీని తొలగించడం ద్వారా వివాదం ముగియవచ్చని అన్నారు. అటువంటి పరిస్థితిలో సుప్రీం లీడర్ ఖమేనీ హత్యకు గురయ్యే అవకాశం మరింత పెరిగినట్టు అయ్యింది.



## డ్రగ్స్ కేసులో హీరో శ్రీరామ్ అరెస్ట్

**టీపీఎన్ ప్రతినిధి :**
కోలీవుడ్ హీరో శ్రీరామ్ డ్రగ్స్ కేసులో అరెస్ట్ అవ్వడం తమిళ సినీ ఇండస్ట్రీలో తీవ్ర కలకలం రేపింది. తెలుగులో పలు సినిమాల్లో నటించిన హీరోను చెన్నై పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఏఐఏడీఎంకే మాజీ నేత ప్రసాద్ నుంచి శ్రీరామ్ డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు ఆరోపణలు రావడంతో చర్యలు తీసుకున్నారు. చెన్నై నార్కోటిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ పోలీసులు డ్రగ్స్ కేసు విచారణలో భాగంగా నటుడు శ్రీరామ్‌ను అరెస్ట్ చేశారు. అరెస్ట్ అనంతరం ఆయనను రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అక్కడ శ్రీరామ్ రక్త నమూనాలను సేకరించినట్లు సమాచారం. ఆ తర్వాత నుంగంబాక్కం పోలీస్ స్టేషన్‌కు తరలించి దాదాపు రెండు గంటల పాటు అధికారులు ఆయన్ను విచారించారు.
ఈ డ్రగ్స్ కేసులో ఇప్పటికే అన్నాడీఎంకే మాజీ నేత ప్రసాద్‌తో పాటు మరో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని విచారించినప్పుడు లభించిన సమాచారం ఆధారంగా నటుడు శ్రీరామ్‌ను కూడా అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నట్లు తెలుస్తోంది.

## ఇరాన్ అణు కేంద్రాలపై అమెరికా దాడి

- చైనా అభ్యంతరం

**టీపీఎన్ ప్రతినిధి :**
అణుబాంబుల తయారీకి ఇరాన్ సిద్ధమైందన్న సాకుతో ఇరాన్ అణు కేంద్రాలపై దాడి చేయడాన్ని డ్రాగన్ కంట్రీ తీవ్రంగా వ్యతిరేకించింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలపై ఆందోళన వ్యక్తం చేసింది. అగ్రరాజ్యం అమెరికా తీసుకున్న ఈ చర్య ఐక్యరాజ్యసమితి చార్టర్ నిర్దేశించిన లక్ష్యాలను, సూత్రాలను, అలాగే అంతర్జాతీయ చట్టాలను తీవ్రంగా ఉల్లంఘిస్తోందని ఆరోపించింది. ఈ తరహా ఏకపక్ష దాడులు ఆమోదయోగ్యం కావని చైనా స్పష్టం చేసింది. వీలైనంత త్వరగా కాల్పుల విరమణ పాటించాలని ఇజ్రాయెల్ కు చైనా పిలుపునిచ్చింది. శాంతియుత చర్చల ద్వారానే సమస్యలకు పరిష్కారం కనుగొనాలని, సంయమనం పాటించాలని ఇరు వర్గాలకు సూచించింది. ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని దేశాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని చైనా కోరింది.






## జ్యోతి మల్హోత్రా కస్టడీ రెండు వారాల పాటు పొడిగింపు

**టీపీఎన్, ప్రతినిధి :**
గూఢచర్యం ఆరోపణలపై గత నెలలో అరెస్టయిన సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ జ్యోతి మల్హోత్రాకు హర్యానాలోని హిసార్ కోర్టు రెండు వారాల జ్యుడీషియల్ కస్టడీని పొడిగించింది. ఆమె కోర్టు ముందు వర్చువల్‌గా హాజరయ్యారు. ట్రావెల్ విత్ JO అనే యూట్యూబ్ ఛానల్ నడిపిన మల్హోత్రాను పోలీసులు మే 16న అరెస్టు చేశారు.తదుపరి విచారణ జూలై 7కు వాయిదా వేసింది. జ్యోతి మల్హోత్రా తర్వాత పంజాబ్ పోలీసులు మరో యూట్యూబర్, రూప్‌నగర్ నివాసి జస్బీర్ సింగ్‌తో సంబంధం ఉన్న కీలకమైన గూఢచర్య నెట్‌వర్క్‌ను కనిపెట్టారు.



## మావోయిస్టులకు అమిత్ షా వార్నింగ్

**టీపీఎన్ ప్రతినిధి :**



మావోయిస్టులకు అమిత్ షా స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఏరివేత ఆపరేషన్లు కొనసాగిస్తామని చెప్పారు. వర్షాకాలంలోనూ మావోయిస్టులను ఏరివేస్తామని చెప్పారు. ఆయుధాలు వీడి.. అభివృద్ధి పథంలో కలిసి పనిచేయాలని సూచించారు. ప్రతిసారి వానాకాలంలో పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో మావోయిస్టులు విశ్రాంతి తీసుకున్నారు. ఈసారి అలా జరగదని.. వారిని నిద్ర పోనివ్వమని చెప్పారు. 2026 నాటికి మావోయిస్టు రహిత భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా మరింత ముందుకెళ్తామన్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఛత్తీస్ ఘడ్ చేరుకున్న షా..రాయ్‌పుర్ అటల్ నగర్ లో నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ క్యాంపస్, సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ లకు శంకుస్థాపన చేశారు.

## రాజ్యసభ ఎంట్రీపై కేజ్రీవాల్ క్లారిటీ

**టీపీఎన్ ప్రతినిధి :**



రాజ్యసభకు ఎంట్రీ విషయంపై జరుగుతున్న ప్రచారంపై ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ క్లారిటీ ఇచ్చారు. తాను పెద్దల సభకు వెళ్లడం లేదని స్పష్టం చేశారు. పంజాబ్ లోని లుథియానా పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉపఎన్నికల్లో ఆప్ అభ్యర్థిగా బరిలో నిలిచిన రాజ్యసభ సభ్యుడు సంజీవ్ అరోడా ఘన విజయం సాధించారు. దీంతో ఆయన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తే..ఖాళీ అయ్యే ఈ స్థానం నుంచి కేజ్రీవాల్ సభలో అడుగు పెడతారని విపక్షాలు ప్రచారం చేశాయి. ఇందులో వాస్తవం లేదని..తాను రాజ్యసభకు వెళ్లడం లేదని తేల్చిచెప్పారు. ఖాళీ అయ్యే రాజ్యసభ సీటు నుంచి ఎవరు పోటీ చేయాలనేది ఆప్ రాజకీయ వ్యవహారాల కమిటీ నిర్ణయం తీసుకుటుందన్నారు.



# స్టాక్ మార్కెట్‌లో యుద్ధ కల్లోలం!

**టీపీఎన్ ప్రతినిధి :**

వెస్ట్ ఏషియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం విలవిల్లాడాయి. బెంచ్‌మార్క్ సూచీలు భారీగా నష్టపోయాయి. ఇరాన్ న్యూక్లియర్ శుద్ధి కేంద్రాలపై అమెరికా బాంబులు వేయడం, ఇరాన్ ప్రతీకారం తీర్చుకొనేందుకు కసరత్తు చేస్తుండటం, హుర్మూజ్ జలసంధిని మూసేయాలని చూస్తుండటంతో ఉదయం సూచీలు భారీ గ్యాప్‌డౌన్లో మొదలయ్యాయి. పెరిగిన ముడిచమురు ధరలూ ఇందుకు దోహదం చేశాయి. ఆ తర్వాత ఇన్వెస్టర్లలో విశ్వాసం పెరగడం, ఆకర్షణీయమైన షేర్లను కొనుగోలు చేయడంతో సగం మేర నష్టాలను సూచీలు పూడ్చుకున్నాయి. అయితే కీలకమైన నిరోధ స్థాయిలను మాత్రం అధిగమించలేకపోయాయి. మొత్తంగా నిఫ్టీ 140, సెన్సెక్స్ 511 పాయింట్ల మేర పతనమయ్యాయి.

క్రితం సెషన్లో 82,408 వద్ద ముగిసిన బీఎస్ఈ సెన్సెక్స్ సోమవారం 81,704 వద్ద మొదలైంది. 81,476 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని తాకింది. 82,169 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని అందుకుంది. చివరికి 511 పాయింట్ల నష్టంతో 81,896 వద్ద ముగిసింది. 24,939 వద్ద ఓపెనైన ఎన్ఎస్ఈ నిఫ్టీ 24,824 వద్ద కనిష్ఠ, 25,057 వద్ద గరిష్ఠ స్థాయుల్ని అందుకుంది. మొత్తంగా 140 పాయింట్లు పతనమై 24,971 వద్ద క్లోజైంది. నిఫ్టీ బ్యాంకు 193 పాయింట్లు తగ్గి 56,059 వద్ద స్థిరపడింది.

నిఫ్టీ50లో 15 కంపెనీలు లాభపడగా 35 నష్టపోయాయి. ట్రెంట్, బీఈఎల్, హిందాల్కో, టాటా కన్జూమర్, బజాజ్ ఫైనాన్స్ టాప్ గెయినర్స్. ఇన్ఫీ, హెచ్‌సీఎల్ టెక్, ఎల్‌టీ, హీరోమోటో, ఎం అండ్ ఎం అత్యధికంగా నష్టపోయాయి. నేడు మీడియా, ఫైనాన్స్, కన్జూమర్ డ్యురబుల్స్, మెటల్స్, చమురు సూచీలు ఎగిశాయి. ఐటీ, ఆటో, ఎఫ్ఎంసీజీ, హెల్త్‌కేర్, ప్రైవేటు బ్యాంకు, రియాల్టీ సూచీలు ఎరుపెక్కాయి.

ఎన్ఎస్ఈలో నేడు మార్కెట్ బ్రెడ్త్ సెల్లర్లకు అనుకూలంగా ఉంది. మొత్తం 2995 స్టాక్స్ ట్రేడయ్యాయి. 1364 లాభపడగా 1545 నష్టపోయాయి. 52 వారాల గరిష్ఠాన్ని 41 షేర్లు 52 వారాల కనిష్ఠాన్ని 38 తాకాయి. అప్పర్ సర్క్యూటును 79, లోయర్ సర్క్యూటును 101 షేర్లు చేరాయి.

ఏజీస్ ఫెడరల్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీతో విక్రంగీ వ్యూహాత్మక డిస్ట్రిబ్యూషన్ భాగస్వామ్యం కుదుర్చుకుంది. వియత్నాంలో 100ఎండబ్ల్యూ సోలార్ ప్రాజెక్టు కోసం వారీ రెన్యూవబుల్స్ టెక్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. రూ.7150 టార్గెట్ ధరతో పాలీక్యాబ్ ఇండియాకు జెఫ్రీస్ బయ్ రేటింగ్ ఇచ్చింది. రూ.1460 టార్గెట్ ధరతో కేఫిన్ టెక్నాలజీస్‌కు బయ్ రేటింగ్ కొనసాగించింది. డాలరుతో పోలిస్తే రూపాయి 16పైసలు బలహీనపడి 86.75 వద్ద స్థిరపడింది. ఓలా ఎలక్ట్రిక్‌లో 12 లక్షల షేర్లు చేతులు మారాయి. టీసా ఏరోస్పేస్‌తో కలిసి యూఏవీ రంగంలోకి అడుగుపెట్టడంతో జెన్ టెక్ షేర్లు నేడు 5% అప్పర్ సర్క్యూటును తాకాయి. హెచ్‌డీబీ ఫైనాన్స్, కల్పతరూ ఐపీవో జీఎంపీ 7% మేర ఎగిశాయి. రూ.1800 టార్గెట్ ధరతో చోలమండలం షేర్లకు జెఫ్రీస్ బయ్ రేటింగ్ కొనసాగించింది.

మూర్తి నాయుడు పాదం
నిఫ్ట్ మాస్టర్
స్టాక్ మార్కెట్ అనలిస్ట్
+91 988 555 9709



## 14 నెలల గరిష్ఠ స్థాయికి బిజినెస్ యాక్టివిటీ

**టీపీఎన్ ప్రతినిధి :**

భారత్ మరో అద్భుతం చేసింది. జూన్ నెలలో బిజినెస్ యాక్టివిటీ 14 నెలల గరిష్ఠానికి చేరుకుంది. మే నెలలో 60.9గా ఉన్న హెచ్ఎస్‌బీసీ ఇండియా కంపోజిట్ పీఎంఐ ఔట్‌పుట్ ఇండెక్స్ జూన్‌లో 61.5కి పెరిగింది. ఇది ప్రైవేట్ సెక్టార్‌లో బలమైన వృద్ధిని సూచిస్తోంది. ఇందుకు కొన్ని కారణాలు ఉన్నాయి. వినియోగదారుల నుంచి డిమాండ్ పెరగడం వల్ల వ్యాపార సంస్థలు ఎక్కువ ఆర్డర్లను స్వీకరించాయి. సేవలు, ఉత్పత్తుల ఆర్డర్ల సంఖ్య పెరిగింది. వ్యాపార విస్తరణ జరగడంతో ఉపాధి అవకాశాలూ పుంజుకున్నాయి. ఈ వృద్ధి భారత ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపిస్తుంది. ముఖ్యంగా సేవల రంగంలో కార్యకలాపాలు వేగవంతం కావడం వల్ల ఆర్థిక వృద్ధికి ఊతం లభిస్తోంది. పెరిగిన వ్యాపార కార్యకలాపాలు ఉపాధి అవకాశాలను విస్తృతంగా పెంచుతాయి.

# దేశంలో తొలి హైడ్రోజన్ ప్లాంట్

**టీపీఎన్ ప్రతినిధి :**

దేశంలో తొలి హైడ్రోజన్ ప్లాంట్ ను ప్రారంభించారు ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ . భారత్ లోనే తొలి ఆఫ్ గ్రిడ్ 5 మెగావాట్ గ్రీన్ హైడ్రోజన్ పైలట్ ప్లాంట్ ను గుజరాత్ లోని కచ్ లో ప్రారంభమైంది. ఈ ప్లాంట్ లక్ష్యం ప్రధానంగా సోలార్, విడ్ వంటి పునరుత్పాదక వనరుల ద్వారా నీటిని ఎలక్ట్రోలైసిస్ ప్రక్రియ ద్వారా విభజించి హైడ్రోజన్ ను ఉత్పత్తి చేస్తారు. దీని కోసం అదానీ గ్రూప్ తన సొంత పునరుత్పాదక ప్లాంట్ ను ఉపయోగించనుంది. గ్రీన్ హైడ్రోజన్ కోసం ఏర్పాటు చేసిన అత్యాధునిక ప్లాంట్ సౌరశక్తితో 100శాతం గ్రీన్ పవర్డ్ , బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ తో అనుసంధానం చేశారు. ఇది పూర్తిగా ఆఫ్ గ్రిడ్ లో పనిచేస్తుంది. దేశీయ అవసరాల కోసం దిగుమతులపై ఆధారపడకుండా ఉండేందుకు కేంద్రం ప్రారంభించిన గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌ను, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి హబ్‌గా భారత్ ను నిలపాలనే లక్ష్యానికి అదానీ గ్రూప్ తనవంతుగా సహకారం అందిస్తుందని సంస్థ తెలిపింది.






## యుద్ధం ఎఫెక్ట్.. వంట గ్యాస్ ధరలకు రెక్కలు

**టీపీఎన్ ప్రతినిధి :**

ఇరాన్ ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా పెట్రోల్ ధరలే కాదు..వంట గ్యాస్ ధరలు కూడా భారీగా పెరిగే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. హర్మూజ్ జల సంధి మూసివేస్తే వంట గ్యాస్ సరఫరాకు ఆటంకం కలిగే అవకాశ ముంది. దేశీయ అవసరాలకు మన దగ్గర 15 నుంచి 16 రోజుల వరకే రిజర్వ్ లు ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతానికి ఎల్పీజీ అవసరాల్లో మన దేశానికి అధిక శాతం పశ్చిమాసియా నుంచే దిగుమతి జరుగుతోంది. దేశంలో 60 శాతం గ్యాస్ దిగుమతులు ద్వారానే వస్తోంది. సౌదీ, యూఏఈ, ఖతార్ నుంచి భారత్ కు 95 శాతం ఎల్పీజీ దిగుమతులు జరుగుతున్నాయి. మరోవైపు వ్యవసాయ రంగంపై కూడా తీవ్ర ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎరువుల ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది.




# 6 నెలల గరిష్ఠానికి క్రూడ్!

**టీపీఎన్ ప్రతినిధి :**

ఇరాన్ న్యూక్లియర్ కేంద్రాలపై అమెరికా దాడులు చేసిన తర్వాత ముడిచమురు ధరలు ఒక్కసారిగా కొండెక్కాయి. ఆరు నెలల గరిష్ఠమైన 2025, జనవరి స్థాయికి చేరుకున్నాయి. ఈ దాడుల తర్వాత హోర్ముజ్ జలసంధిని మూసివేయాలని ఇరాన్ నిర్ణయించుకుంది. గ్లోబల్ క్రూడ్ సరఫరాలో 20% ఇక్కడి నుంచే వస్తుంది. ప్రపంచ సరకు రవాణాలో ఇది అత్యంత కీలకం. అందుకే ఇది ముడి చమురు సరఫరాపై ప్రభావం చూపించే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

సోమవారం బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ 0.7% పెరిగి $77.54, డబ్ల్యూటీఐ క్రూడ్ 0.6% పెరిగి $74.34కు చేరుకుంది. ఈ ప్రభావం గ్లోబల్ స్టాక్ మార్కెట్లపై ప్రతికూల ప్రభావం కనిపించింది. ఆసియా మార్కెట్లలో చూస్తే ఇండోనేషియా జకార్తా సూచీ 2% కంటే ఎక్కువ పతనమైంది. తైవాన్ వెయిటెడ్ సూచీ 1.4% కంటే అధికంగా నష్టపోయింది. సింగపూర్ స్ట్రైట్ టైమ్స్ సూచీ 0.3%, దక్షిణ కొరియా కోస్పీ సూచీ 0.2%, జపాన్ నిక్కీ 225 సూచీ 0.1% మేర తగ్గాయి. యూరోపియన్ మార్కెట్లలో జర్మనీ DAX ఫ్యూచర్స్, ఫ్రాన్స్ CAC ఫ్యూచర్స్, లండన్ FTSE 100 ఫ్యూచర్స్ అత్యంత ఆటుపోట్లకు లోనయ్యాయి.



## లగ్జరీ లైఫ్ వద్దు.. సాధారణ జీవితమే ముద్దు!

- **సింపుల్‌గా మస్క్ జీవనం..!**

**టీపీఎన్ ప్రతినిధి :**

ఎలాన్ మస్క్ సూటు ..బూటుతో కనిపిస్తారు. తరతరాలు తిని కూర్చున్నా తరగని ఆస్తులు సంపాదించాడు. ప్రపంచంలోనే సంపన్నుడుగా పేరున్న టెస్లా సీఈవో చాలా లగ్జరీ లైఫ్ గడుపుతారని అనుకుంటారు. కానీ అందరి అంచనాలకు భిన్నంగా మస్క్ జీవన శైలి ఉంటంది. ఆడంబరాలు, వృథా ఖర్చులు అస్సలు పెట్టడు. ఒక మధ్య తరగతికి చెందిన వ్యక్తి ఎలా ఉంటాడో మస్క్ కూడా అలాగే నిరాడంబరంగా ఉంటుంది. డబ్బున్న సంపన్నులు ఇష్టపడే విలాసవంతమైన భవనాలు, ఖరీదైన ఆహారం లేదా విలాసవంతమైన కార్లు వంటి వాటిపై ఎక్కువ ఇంట్రెస్ట్ చూపించడు. అనవసరంగా డబ్బు ఖర్చు చేయడానికి ఇష్టపడడు. ఆయన సాధారణ జీవితాన్ని గడపడానికే ఇష్టపడుతుంటాడు.


**దాడులకు లక్ష్యంగా ఆస్తులు**

ఆస్తులు అనేవి తమను బరువుగా మార్చేస్తాయని, అవి ఒక రకమైన దాడులకు లక్ష్యంగా ఉంటాయని ఆయన ఒక పాడ్‌కాస్ట్‌లో చెప్పాడు. చెప్పినట్టుగానే, 202021 సంవత్సరాల మధ్య, కాలిఫోర్నియాలోని తన ఏడు ఇళ్లను దాదాపు 100 మిలియన్ డాలర్లకు అమ్మేశాడు. అనంతరం, టెక్సాస్‌లోని స్పేస్‌ఎక్స్ సైట్ సమీపంలో కేవలం 375 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఒక చిన్న బాక్సబుల్ ఇంట్లోకి మారినట్లు సమాచారం. .

# కులం పేరుతో పైలట్‌ను దూషించిన ఇండిగో సహోద్యోగులు

**టీపీఎన్ ప్రతినిధి :**

ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగోలో పనిచేస్తున్న ఒక ట్రైనీ పైలట్‌పై సహోద్యోగులు అమర్యాదగా ప్రవర్తించారు. కులం పేరుతో దూషించి అవమానించారు. నువ్వు విమానం నడపడానికి అనర్హుడివి, కాక్‌పిట్‌లో కూర్చోవడానికి కూడా నీకు అర్హత లేదని పరుష పదజాలంలో దూషించారని చెప్పారు. అంతటితో ఆగకుండా 'వెళ్లి చెప్పులు కుట్టుకోపో, నీ కులవృత్తి అదే కదా' అంటూ తనను తీవ్రంగా అవమానించారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. మా బూట్లు నాకడానికి కూడా నువ్వు పనికిరావు' అంటూ ఇతరుల ముందే తనను కించపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు తనను మానసికంగా తీవ్రంగా గాయపరిచాయని బాధపడ్డాడు. ట్రైనీ పైలట్ ను అవమానించిన ముగ్గురు నిందితులపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు.






# హెడింగ్లేలో పంత్ డబుల్ టన్ ఘనత..

హెడింగ్లే టెస్టులో ఇండియన్ క్రికెటర్లు సెంచరీల పండుగ చేసుకుంటున్నారు. ఇంగ్లండ్ బౌలర్లను సునాయసంగా ఎదుర్కొంటూ కేఎల్ రాహుల్ వంద కొట్టగా.. వైస్ కెప్టెన్ రిషభ్ పంత్ సైతం మూడంకెల స్కోర్ అందుకున్నాడు. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో సూపర్ సెంచరీ బాదిన పంత్.. రెండో ఇన్నింగ్స్ లోనే శతకం బాదేశాడు. లాంగ్ ఫార్మాట్ లో ఈ ఫీట్ సాధించడం అతడికి ఇదే ఫస్ట్. ఇంగ్లండ్ పై ఒకే టెస్టు రెండు ఇన్నింగ్స్‌ల్లో వంద కొట్టిన ఇండియన్ గా పంత్ రికార్డు సృష్టించాడు. మొత్తంగా ఈ ఘనతకు చేరువైన ఏడో ఇండియన్ క్రికెటర్ గా రికార్డు స్థాయిలో నిలిచాడు ఈ హిట్టర్. లంచ్ బ్రేక్ తర్వాత గేర్ మార్చిన పంత్ పేసర్ జోష్ టంగ్ వేసిన తొలి ఓవర్లోనే వరుసగా రెండు ఫోర్లు బాదాడు. అనంతరం అతడి బౌలింగ్‌లోనే ఫోర్ కొట్టి.. డబుల్స్ తీసి ఫిఫ్టీ సాధించాడు. బషీర్‌కు చుక్కలు చూపిస్తూ లాంగాఫ్‌లో భారీ సిక్సర్ స్కోర్ చేశారు. రూట్ ఓవర్లో సింగిల్‌తో 99కు చేరిన ఈ డాషింగ్ బ్యాటర్.. బషీర్ బౌలింగ్‌లో సింగిల్ తీసి సెంచరీ సాధించాడు. పంత్ కంటే ముందు ఏడుగురు భారత ఆటగాళ్లు రెండు ఇన్నింగ్స్‌ల్లో వంద కొట్టారు. లెజెండ్ సునీల్ గవాస్కర్ ఏకంగా మూడు సార్లు ఈ ఫీట్ సాధించగా.. వాల్ రాహుల్ ద్రవిడ్ రెండుసార్లు ఈ మార్క్ అందుకున్నాడు. మిగతా ఐదుగురిలో మాజీలు విజయ్ హజారే, విరాట్ కోహ్లీ, అజింక్యా రహానే, రోహిత్ శర్మ ఉన్నారు.

# క్లబ్ వరల్డ్ కప్ 2025: మెస్సీ చార్మ్‌తో పోర్టోపై ఇంటర్ మియామి విజయం

**జూన్ 19, 2025 :**

అట్లాంటా, మెర్సిడెస్‌బెంజ్ స్టేడియమ్: వరల్డ్ కన్ఫిడెన్షియలింగ్ క్లబ్ వరల్డ్ కప్ గ్రూప్ ఏ మ్యాచ్‌లో ఇంటర్ మియామి గొప్ప విజయం సాధించింది. 10లో ముఖ్యమైన వెనుకబాటు తీసుకోగా, రెండో హాఫ్‌లో టెలాస్కో సెగోవియా బలం, తర్వాత లియోనెల్ మెస్సీ అద్భుతమైన ఫ్రీ కిక్ కోసం గోల్ చేయడంతో 21గా పోర్టోపై నాటకపూరిత విజయం సాధించింది.మధ్యంతరం పోర్టో వేగంగా శక్తివంతంగా ప్రారంభించింది. VAR సమీక్ష తరువాత సము ఓమొరోడియాన్ ప్యానాల్టీ విజయంతో తమ టోర్నమెంట్‌లో మొదటి గోల్ సాధించగా, పోర్టో 10తో అర్ధాంతరానికి ముందే ఆధిక్యాన్ని నిలబెట్టుకుంది.

అయితే రెండో హాఫ్‌లోనే ఆట పూర్తిగా మారింది. 47వ నిమిషంలో, ఎరిన మిగాక్రో వీజాండ్ట్ చేసిన నిబ్బజనతో బాక్స్ లోకి పిన్నంగా ఒక క్రాస్, టెలాస్కో సెగోవియా తీక్షణంగా సరాసరి గోల్ చేసి స్కోర్‌ను 11కు సమం చేశాడు. ఆటలో ఉత్కంఠను పుష్కలంగా తీసుకుని వచ్చింది.

అయితే అసలు ట్విస్ట్ ఆ తరువాత వచ్చింది. 54వ నిమిషంలో, రోడ్రిగో మోరా ఫౌల్ చేసినప్పుడు మెస్సీ 37 ఏళ్ల ప్రావీణ్యంతో ఫ్రీకిక్ తీసుకునేందుకు ముందుకెళ్ళాడు. స్టేడియంలో మెస్సీ అనే జనరల్‌గా మోగుతున్న నాధులతో, అట్లాంటా వేదిక ఆందోలనంగా మారింది. మెస్సీ తీసుకున్న ఫ్రీకిక్ పక్క వాల్‌ను అధిగమించి కుండభాగపు పై మూతలోకి చక్కగా దాచి పోర్టో అభిమానులను నిరాశపరిచింది. ఆ గోల్ ఇచ్చిన ఉత్సాహంతో, మియామి ఈ నాటకీయ గెలుపుని సొంతం చేసుకుంది. గెలుపుకు తర్వాత ఇంటర్ మియామి కోచ్ జావియర్ మాచిరానో మాట్లాడుతూ, "అతను ఇప్పటివరకు ఉత్తమత; కానీ అతని పోటీకి ఎప్పుడు ఆపుకోకుండా ఉన్న ఆకాంక్షే మా కోసం ఆశ్చర్యాన్నిస్తుంది. ఈ సమయంలో కూడా మరింత కోసం పట్టుదలగా పోటీ చేస్తున్నాడు" అన్నారు.పోర్టో కోచ్ మార్టిన్ అన్సెల్మీ కూడా మెస్సీ వైఖరిపై ప్రశంసల విరచన చేసి, "నేను ఏమన్నా చెప్పగలను, అది ఇప్పటికే చెప్పేసారు——అతను తన క్లాస్ మళ్లీ చూపించారని ఇది మరోసారి నిరూపణ" అని నిరూపించారు.ఇరు ఫలితాల్లో, ఇంటర్ మియామి ఇప్పుడు సౌత్ ఫ్లోరిడాకు తిరిగి కోటంగా, సారి బ్రెజిలియన్ ప్రభురాలు పాల్మెరస్ ను దూకుడు ఇవ్వడానికి* హార్డ్ రాక్ స్టేడియంలో సోమవారం భగ్నమవుతోంది. ఈ మ్యాచ్ లో విజయం సాధిస్తే, మియామి టోర్నమెంట్ roundof-16 లోకి ప్రవేశిస్తుంది. అదే సమయంలో, పోర్టో మ్యాచులో అల్‌అహ్లీని మెట్లఫ్ స్టేడియంలో ఎదుర్కొంటుంది——విజయాన్ని సాధించక ముందు ఆధిక్యత కోసం పోరాడుతోంది. మొత్తానికి, ఈ మ్యాచ్ మెస్సీని ప్రపంచ ఎత్తులో ప్రదర్శించిన గేమ్‌గా నిలిచి, క్లబ్ వరల్డ్ కప్ ఘనంగా కొనసాగుతోంది.

# క్లబ్ వరల్డ్ కప్ 2025: బోటాఫోగో PSGపై 10 గెలుపుతో గ్రూప్ Bలో సంచలనం

2025 ఫిఫా క్లబ్ వరల్డ్ కప్‌లో బ్రెజిల్ చాంపియన్లు బోటాఫోగో గ్రూప్ Bలో సంచలన విజయం సాధించారు. జూన్ 19న పసడీనా రోస్ బౌల్ స్టేడియంలో జరిగిన ఈ కఠిన పోరులో, యూరోపియన్ చాంపియన్స్ లీగ్ విజేతలు పారిస్ సేన్‌జెర్మన్ (PSG) జట్టును 10తో ఓడించి, టోర్నమెంట్‌లో ఒక భారీ అప్‌సెట్ రికార్డ్ సృష్టించారు.

పూర్తి మ్యాచ్‌లో PSG బంతి ఆధిపత్యం మరియు దాడుల్లో ఎక్కువ ప్రయోగాలు చేసినప్పటికీ, బోటాఫోగో ఆత్మవిశ్వాసంగా రక్షణ పటిష్టతతో నిలిచింది. 36వ నిమిషంలో ఇగోర్ జీసస్ చేసిన ఆ గోల్ బోటాఫోగో విజయానికి చాపల్యం కలిగించింది. ఈ గెలుపుతో, PSG మార్చిలో లివర్‌పూల్‌తో 10 ఓటమి తరువాత 19 మ్యాచ్‌లుగా కొనసాగుతున్న గోల్ స్ట్రీక్ పూర్తిగా ముగిసింది.

గెలుపు క్షణం సుదీర్ఘ పోరాటంలో 36వ నిమిషంలో వచ్చింది. మధ్య మైదానంలో బంతిని గెలుచుకున్న జెఫర్సన్ సవారినో బాగా కొలిచిన పాస్‌ను ఇగోర్ జీసస్ అందుకొని, రెండు రక్షణదారులను జయించి, షాట్ వేసి గోల్‌కు దారితీశాడు. ఈ షాట్ PSG డిఫెండర్ విలియన్ పాచోకు తగిలి, గోల్కీపర్ జియన్‌లుయిజి డొన్నరుమ్మా చెక్ చేయకుండానే బంతి గోల్‌లోకి చేరింది. ఇగోర్ గోల్ తర్వాత ఎంతో ఉత్సాహంగా, బ్యారియర్ దాటుకుని అభిమానులతో సంబరాలు జరుపుకున్నాడు.


రెండో హాఫ్‌లో PSG సమాన గోల్ కోసం చాలా కష్టపడింది. 79వ నిమిషంలో వారు బంతిని గోల్‌లో పెట్టినప్పటికీ, ఆ గోల్ ఆఫ్‌సైడ్ కారణంగా రద్దు చేయబడింది. PSG యొక్క ఆక్రమణలను బోటాఫోగో సమతుల్యతగా ఎదుర్కొంది. బోటాఫోగో రక్షణ సమూహం ఆర్గనైజ్డ్‌గా, దృఢంగా నిలబడింది.

బోటాఫోగో కోచ్ రెనాటో పైవా, తన జట్టు ఐక్యత, వ్యూహాత్మక క్రమశిక్షణను ప్రశంసిస్తూ, "PSGను ఓడించటానికి మనం టీమ్‌గా ఆడాం —— కలిసి దాడి చేసి, కలిసి రక్షించాం. ఆటను ఆనందించమని నేను చెప్పాను, వారు నిజంగా అలా చేసారు. అద్భుతం" అని అన్నారు.

ఈ విజయం బోటాఫోగోను గ్రూప్ Bలో 6 పాయింట్లతో అగ్రస్థానంలో నిలబెట్టింది. వారు ఇప్పటికే సియాటిల్ సౌండర్స్‌ను ఓడించారు. PSG, అట్లెటికో మడ్రిడ్‌పై 40 విజయంతో ప్రారంభించిన వారు, సోమవారం సియాటిల్‌తో తిరిగి పోరాటం చేయనున్నారు. అదే సమయంలో బోటాఫోగో రోస్ బౌల్‌లో అట్లెటికోను ఎదుర్కొంటుంది.

రెనాటో పైవా బ్రెజిల్ ఫుట్‌బాల్ సంస్కృతి, ఆటగాళ్ల నాణ్యతను కృతజ్ఞతలతో పేర్కొన్నాడు, "ప్రపంచ ఫుట్‌బాల్‌లో బ్రెజిల్ ఎప్పటికీ బ్రెజిల్ ఉంటుంది" అని చెప్పాడు.

మొత్తం గా, ఈ మ్యాచ్ బోటాఫోగోకు ప్రోత్సాహంగా నిలవగా, PSGకు కీలక జాగ్రత్త అవసరాన్ని సూచిస్తోంది. క్లబ్ వరల్డ్ కప్ 2025 మరింత ఉత్కంఠభరితంగా సాగుతుంది.






# క్లబ్ వరల్డ్ కప్ 2025: ఇగోర్ జీసస్ గొప్ప గోల్‌తో బోటాఫోగో PSGపై సంచలన విజయం

2025 క్లబ్ వరల్డ్ కప్‌లో అత్యంత గుర్తుండిపోయే అప్‌సెట్ మ్యాచ్‌లలో ఒకటిగా జూన్ 19న పసడీనా రోస్ బోల్ స్టేడియంలో బ్రెజిల్ చాంపియన్లు బోటాఫోగో, యూరోప్ చాంపియన్స్ లీగ్ విజేతలు పారిస్ సేన్‌జెర్మన్ (PSG) పై 10తో ఆశ్చర్యకరంగా విజయం సాధించారు. ఈ విజయం బోటాఫోగోను గ్రూప్ బిలో టాప్ స్థానానికి చేర్చింది.

PSG ఈ మ్యాచ్‌కు భారీ అంచనాలతో వచ్చింది. మే 3 నుంచి నెగ్గలేకపోతూ ఆరంభించిన PSG ఇటీవల ఆకట్టుకునే విజయాలతో, ముఖ్యంగా అట్లెటికో మడ్రిడ్ పై 40 భారీ ఘోరసారాన్ని చూపింది. అయితే ఈ రోజు PSG ఆటగాళ్లు శారీరకంగా అలసిపోయినట్లు కనపడుతూ, ఆత్మవిశ్వాసం లేకుండా లైన్ అప్‌లో మార్పులు చేశారు. దీంతో 53,699 అభిమానుల సమక్షంలో వారు తమ ఆట శైలిని కనపడలేదు. మ్యాచ్‌లో సునిశ్చిత విజయం 36వ నిమిషంలో వచ్చింది. జెఫర్సన్ సవారినో పంపిన పొడవైన పాస్‌ను స్వీకరించిన 22 ఏళ్ల స్టార్ స్ట్రైకర్ ఇగోర్ జీసస్, రెండు డిఫెండర్లను చక్కగా దాటుకొని, జియన్‌లుయిజి డొన్నరుమ్మా గోల్కీపర్ పక్కన బంతిని తిప్పి గోల్ చేశాడు. ఈ గోల్ బోటాఫోగోకు మాత్రమే కాదు, ఇగోర్ జీసస్‌కు ప్రత్యేక సంతోషం. ఈ యువ ఆటగాడు వచ్చే సీజన్‌లో నాటింగ్ హామ్ ఫారెస్ట్ జట్టుకు చేరనున్నట్లు వార్తలు వస్తున్నాయి. గోల్ తర్వాత అతను అభిమానులతో కలిసి స్టాండ్స్ వైపు లేపుతూ ఉత్సాహం ప్రదర్శించాడు.

PSG గంతెలో 16 షాట్‌లు ప్రయోగించినప్పటికీ, వాటిలో కేవలం రెండు షాట్‌లు మాత్రమే టార్గెట్‌లోకి చేరగా, బోటాఫోగో కేవలం నాలుగు షాట్‌లు వేసినా, అన్నీ గోల్‌కి చెందినవి. ముఖ్యంగా రెండో అర్ధభాగం చాలా టెన్షన్‌తో నడుస్తూ బోటాఫోగో డిఫెన్స్ పటిష్టంగా నిలిచింది.

PSG సారథి లూయిస్ ఎన్రిక్ జట్టు బ్యాక్‌లైన్, అటాకింగ్‌లో సరైన సమన్వయం లేకపోవడం, అలాగే బాలన్ డి'ఓర్ కంటెండర్ ఉస్మానే డెంబెలే క్వాడ్రీసెప్స్ గాయంతో రెండో మ్యాచ్‌ను కూడా మిస్ కావడం వల్ల వారు సృజనాత్మకతలో నష్టపోయారు.

ఈ ఓటమికి అల్లాగే, PSG ఇంకా పోటీ కొనసాగిస్తూ సోమవారం MLS జట్టు సియాటిల్ సౌండర్స్‌తో మ్యాచ్ ఆడుతుంది. మరోవైపు, రెండు మ్యాచ్‌లలో రెండు విజయాలతో బోటాఫోగో అట్లెటికో మడ్రిడ్‌తో కీలక పోరాటానికి సిద్ధమవుతోంది. ఈ విజయం వారి టోర్నమెంట్‌లో ఒక చరిత్రాత్మక సారి అవుతుంది అని భావిస్తున్నారు.

మొత్తంగా, ఈ మ్యాచ్ బోటాఫోగో వైపు శక్తివంతమైన మెప్పు మాత్రమే కాదు, PSGకు హెచ్చరికగా నిలిచింది. 2025 క్లబ్ వరల్డ్ కప్ మరింత రోమాంచకంగా సాగుతోంది.




# ప్రభాస్ స్పిరిట్ లో కోలీవుడ్ హీరో ?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ స్టార్ లైనప్ లో భారీ అంచనాలు ఉన్న సినిమా స్పిరిట్. సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమా ఓ పవర్ ఫుల్ కాప్ స్టోరీగా రాబోతుంది. ఐతే, ఈ సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుంది ? ఎప్పుడు రిలీజ్ కాబోతుంది ? అంటూ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు ఈ సినిమా గురించి మరో క్రేజీ అప్డేట్ వచ్చింది. ఈ సినిమాలో ఓ స్పెషల్ రోల్ ను డిజైన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్యారెక్టర్ లో ఓ కోలీవుడ్ హీరోని తీసుకునే ఆలోచనలో మేకర్స్ ఉన్నారట. మరి ఆ తమిళ హీరో ఎవరు అనేది చూడాలి. ఇక ఈ మూవీలో త్రిప్తి దిమ్రిని తీసుకున్న విషయం తెలిసిందే. కాగా మ్యూజిక్ డైరెక్టర్ హర్షవర్ధన్ రామేశ్వర్ తో సందీప్ రెడ్డితో మ్యూజిక్ సిట్టింగ్స్ కూడా పూర్తి చేశాడు. ఈ సినిమాని టిసిరీస్ మరియు భద్రకాళి పిక్చర్స్ భారీ స్థాయిలో నిర్మించనున్నాయి. ఇక స్పిరిట్ మెయిన్ స్టోరీ చాలా కొత్తగా ఉంటుందని.. సందీప్ రెడ్డి వంగా నుంచి మరో వినూత్న సినిమా రాబోతుందని తెలుస్తోంది. అలాగే హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ సినిమా కోసం ఇప్పటికే సాంగ్స్ ను కంపోజ్ చేయడం స్టార్ట్ చేసిన సంగతి తెలిసిందే.

# సాలిడ్ ట్రీట్ తో రెడీ అవుతున్న కూలీ

కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ కూలీ కోసం ప్రేక్షకులు ఏ రేంజ్‌లో వెయిట్ చేస్తున్నారో అందరికీ తెలిసిందే. ఈ సినిమాను దర్శకుడు లోకేశ్ కనగరాజ్ డైరెక్ట్ చేస్తుండగా పూర్తి మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా ఇది ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేసేందుకు రెడీ అవుతుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ ఈ సినిమాపై బజ్ ను అమాంతం పెంచేసింది. ఇక ఇప్పుడు ఈ సినిమా నుంచి మరో ట్రీట్ ఇచ్చేందుకు మేకర్స్ రెడీ అయ్యారు. ఈ సినిమాలోని చికిటు అనే సాంగ్ కు సంబంధించిన మ్యూజిక్ వీడియోను జూన్ 25న సాయంత్రం 6 గంటలకు రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ తాజాగా ప్రకటించారు. దీనికి సంబంధించి ఓ అనౌన్స్‌మెంట్ వీడియోను వారు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇక ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండటంతో ఈ సినిమా పాటలు ఎలా ఉంటాయా అని అందరూ ఆతృతగా చూస్తున్నారు. ఈ సినిమాలో ఉపేంద్ర, నాగార్జున, సత్యరాజ్, సౌబిన్ షాహిర్, శ్రుతి హాసన్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఆగస్టు 14న ఈ సినిమాను గ్రాండ్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.







# నయా షెడ్యూల్ స్టార్ట్ చేసిన మెగాస్టార్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ ఫుల్ కామెడీ ఎంటర్ టైనర్ రాబోతుంది. ఈ సినిమాలో నయనతార హీరోయిన్ గా యాక్ట్ చేస్తుంది. కాగా ఇటీవలే ముస్సోరీలో రెండవ షెడ్యూల్ ను పూర్తి చేసుకున్న ఈ సినిమా ఈరోజు మూడవ షెడ్యూల్ ను హైదరాబాద్‌లో స్టార్ట్ చేశారు. ఈ షెడ్యూల్ లో చిరు, నయనతార ల పై కీలక సన్నివేశాలను షూట్ చేస్తారట. ఈ సినిమాలో కేథరీన్ థెరీసా, మాస్టర్ రేవంత్, ఇతరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా 2026 సంక్రాంతి పండుగ సందర్భంగా విడుదల కానుంది. కాగా ఈ సినిమా గురించి మెగాస్టార్ ఆ మధ్య మాట్లాడుతూ.. ఈ సినిమా కంప్లీట్ ఎంటర్ టైన్ మెంట్ మూవీ అని.. ఈ మూవీ కథ తనకు నచ్చిందని చిరు ఆల్ రెడీ చెప్పారు. ఇక, అనిల్ రావిపూడి చెప్పే సీన్స్ గురించి కూడా మెగాస్టార్ చెబుతూ.. సినిమాలో ఆయా సీన్స్ గురించి అనిల్ రావిపూడి నాకు చెబుతుంటే కడుపుబ్బా నవ్వుతున్నాను. ఈ సినిమా కచ్చితంగా అభిమానులకు నచ్చుతుంది అని మెగాస్టార్ చిరంజీవి తెలిపారు. ఇక సాహు గారపాటి, సుస్మిత కొణిదెల కలిపి ఈ సినిమాని నిర్మిస్తారని చిరు తెలిపారు.

# కుబేర బాక్సాఫీస్ లెక్కలు ఎంతంటే?

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్, టాలీవుడ్ కింగ్ నాగార్జున, నేషనల్ క్రష్ రష్మిక మందన్న మెయిన్ లీడ్ రోల్స్ లో నటించిన మూవీ కుబేర. టాలెంటెడ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల డైరెక్ట్ చేసిన సినిమాకు రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందించారు. అయితే ప్రపంచంలో అత్యంత ధనవంతుడైన వ్యక్తికి, వీధుల్లో జీవించే ఓ అతి పేదవాడికి మధ్య జరిగే సంఘర్షణనే కుబేర మూవీ అని చెప్పాలి. జూన్ 20వ తేదీన పాన్ ఇండియా రేంజ్ వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయిన సినిమా.. ఇప్పుడు ఓ రేంజ్ లో మెప్పిస్తోంది. బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు సాధిస్తోంది. సక్సెస్ ఫుల్ గా వీకెండ్ ను కంప్లీట్ చేసుకుంది. రిలీజ్ అయిన అన్ని సెంటర్స్ లో అదరొగడుతోంది. అయితే ఇప్పుడు మూవీకి వస్తున్న రెస్పాన్స్ తో అనేక చోట్ల ఎక్స్ట్రా షోస్ వేస్తున్నారు. ఇప్పటికే భారీ ఎత్తున థియేటర్స్ లో రిలీజ్ అవ్వగా.. ఇప్పుడు మరిన్ని థియేటర్స్ లో సినిమాను వేస్తున్నారు.
దీంతో కుబేర మూవీ.. తన పెట్టుబడిని త్వరలోనే తిరిగి పొందే అవకాశం ఉందని క్లియర్ గా తెలుస్తోంది. ఇప్పుడు మరో మూడు, నాలుగు రోజుల్లో కుబేర మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ ఫీట్ ను సాధించనుందని సోషల్ మీడియాలో టాక్. రూ.100 కోట్ల క్లబ్ లోకి చేరనుందని సమాచారం. ఇప్పటి వరకు వరల్డ్ వైడ్ గా రూ.74 కోట్లు రాబట్టినట్లు తెలుస్తోంది.
కాగా జూన్ 27వ తేదీన కన్నప్ప మూవీ విడుదల కానుంది. మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ గా రానున్న ఆ సినిమాపై ఆడియన్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. సినీ ప్రియులంతా వెయిట్ చేస్తున్నారు. అయితే కన్నప్పకు పాజిటివ్ టాక్ వస్తే.. కుబేరకు మరో పోటీ ఎదురవ్వనుంది. మరి ఫైనల్ గా కుబేర మూవీ.. ఓవరాల్ గా ఎంత వసూళ్లు సాధిస్తుందో చూడాలి.



# యుఫోరియాతో రెడీ అవుతున్న గుణశేఖర్

గుణశేఖర్ డైరెక్షన్ తో విఘ్నేశ్ గవిరెడ్డి హీరోగా రాబోతున్న సినిమా యుఫోరియా. రాగిణి గుణ సమర్పణలో నీలిమ గుణ నిర్మించారు. ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమా పక్కా యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ గా ఉండబోతుందట. గుణశేఖర్ రాసిన స్క్రిప్ట్ చాలా కొత్తగా ఉండబోతుందని.. గుణశేఖర్ లో కొత్త కోణాన్ని చూస్తారని.. అలాగే ప్రధానంగా నేటి యువతకు రిలేటెడ్ గా ఎమోషన్స్ ను చాలా బాగా చూపించబోతున్నారని తెలుస్తోంది. కాబట్టి.. ఈ సినిమా సూపర్ హిట్ అవుతుందని అంచనాలు ఉన్నాయి. కాగా ఈ సినిమాలో రామ రామ.. అంటూ సాగే సాంగ్ ను టీం ఇప్పటికే రిలీజ్ చేశారు. ఈ పాటకు కాలభైరవ మ్యూజిక్ అందించగా.. చైతన్య ప్రసాద్ సాహిత్యమందించారు. ఈ సందర్భంగా గుణశేఖర్ మాట్లాడుతూ.. నాతో పాటు రాగిణి, నీలిమ, యుక్త కలిసి ఈ సినిమాని రూపొందించాం. ఇది కుటుంబ సమేతంగా చూడదగ్గట్లుగా ఉంటుంది. అలాగే అందరికీ కనెక్ట్ అయ్యే మంచి సందేశం కూడా ఉంది. ఈ సినిమాతో దాదాపు 20మంది కొత్తవాళ్లు తెరకు పరిచయం కానున్నారు అని గుణశేఖర్ చెప్పుకొచ్చారు.



# ఓవర్సీస్ లో కన్నప్ప గ్రాండ్ రిలీజ్

టాలీవుడ్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ గా రానున్న కన్నప్ప సినిమా ప్రమోషన్స్ తో ఇప్పటికే పాజిటివ్ వైబ్ క్రియేట్ చేసింది. మైథలాజికల్ డ్రామా కాన్సెప్ట్ తో వస్తున్న ఈ సినిమా ఆధ్యాత్మికతతో పాటు విజువల్ వండర్ గా ప్రేక్షకుల ముందుకు రానుంది. గత కొన్ని నెలలుగా ఈ సినిమాపై గ్రాండ్ హైప్ క్రియేట్ అవ్వగా, ఫైనల్ గా రిలీజ్ డేట్ దగ్గరపడుతుండటంతో ప్రమోషన్ మళ్ళీ ఊపందుకుంది. ముకేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను ప్రముఖ నిర్మాత డా. ఎం మోహన్ బాబు భారీ బడ్జెట్‌తో రూపొందించారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందిన ఈ సినిమాలో ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, శరత్ కుమార్, బ్రహ్మానందం వంటి స్టార్ యాక్టర్స్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. విష్ణుకి జోడీగా ప్రీతి ముకుందన్ నటించారు. ఈ భారీ కాస్ట్, అద్భుతమైన విజువల్స్, ఆధ్యాత్మిక స్టోరీ ఈ సినిమాకి స్పెషల్ అట్రాక్షన్ గా నిలుస్తున్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, ట్రైలర్, పాటలు సినిమాపై మరింత ఆసక్తిని పెంచాయి. ఇక ఓవర్సీస్‌లో కన్నప్ప గ్రాండ్ రిలీజ్‌కు రంగం సిద్ధమవుతోంది. పాపులర్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ వాసరా ఎంటర్‌టైన్‌మెంట్ ఈ సినిమాను అక్కడ రిలీజ్ చేస్తుంది. జూన్ 26న ఓవర్సీస్‌లో రిలీజ్ కానున్న ఈ సినిమాకి ఇప్పటికే థియేటర్ల లిస్ట్‌ను విడుదల చేశారు. అంతేకాదు, బుకింగ్స్ కూడా ప్రారంభమయ్యాయి. కొన్ని చోట్ల తొలి షోలు హౌస్‌ఫుల్ అవుతున్నాయన్న టాక్ కూడా సోషల్ మీడియాలో స్ప్రెడ్ అవుతోంది. ఫ్యామిలీ ఆడియెన్స్‌తో పాటు యూత్ ప్రేక్షకులు ఈ సినిమాపై ఆసక్తిగా ఉన్నారు. ఇక ఇండియాలో మాత్రం జూన్ 27న సినిమా విడుదల కానుంది. పలు ప్రాంతాల్లో అడ్వాన్స్ బుకింగ్స్ కూడా త్వరలో స్టార్ట్ కానున్నట్లు టాక్. ఈ సినిమా విజువల్‌గా ఎంతో గ్రాండ్ గా ఉండబోతోందని ప్రమోషన్ కంటెంట్ తోనే స్పష్టమైంది. వీఎఫ్ఎక్స్, భారీ యాక్షన్ ఎలిమెంట్స్, క్లాస్ ఎమోషన్స్ అన్నీ కలిపి దర్శకుడు ముకేష్ కుమార్ సింగ్ ఒక ఎపిక్ మూడ్ క్రియేట్ చేశారని తెలుస్తోంది.

